ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

TUESDAY 21ST APRIL 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 34 COST : 3\- KHAMMAM, TELANGANA

మంగళవారం 21 ఏప్రిల్ 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక : 34 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## జపాన్‌లో భారీ భూకంపం

**రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదు**

టోక్యో,ఏప్రిల్20జపాన్‌లో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై 7.4గా నమోదైంది. దీంతో సునామీ హెచ్చరిక జారీ చేశారు. భూ ప్రకంపనల తీవ్రత కారణంగా వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న టోక్యో వరకు పెద్ద భవనాలు కంపించాయి. మూడు మీటర్ల అంటే సుమారు 10 అడుగుల ఎత్తు వరకు అలలు ఎగసిపడే అవకాశం ఉందని జపాన్ వాతావరణ సంస్థ సునామీ హెచ్చరిక జారీ చేసింది. తొలి సునామీ అలలు వెంటనే ఉత్తర తీరాన్ని చేరుకోవచ్చని వాతావరణ సంస్థ తెలిపింది.

➢ 2వ పేజిలో..



## దక్షిణ కొరియా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం

- **అధ్యక్షుడు లీ జె మ్యూంగ్‌తో ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ,ఏప్రిల్20 భారత్, దక్షిణ కొరియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ మూడు రోజుల పర్యటన కోసం భారత్ వచ్చారు. ఇరు దేశాల మధ్య సోమవారం పలు ఒప్పందాలు కుదిరాయి. అనంతరం నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో ఇది కీలక ముందడుగు అని అన్నారు. భారత్, దక్షిణ కొరియా మధ్య సంబంధాలు కేవలం వాణిజ్యానికి మాత్రమే పరిమితం కాకుండా టెక్నాలజీ, రక్షణ, షిప్ బిల్డింగ్, ఎనర్జీ వంటి విభిన్న రంగాల్లో విస్తరిస్తున్నాయని ప్రధాని

➢ మిగతా 2వ పేజిలో..

## ప్రారంభానికి ఒకరోజు ముందు రాజస్థాన్ రిఫైనరీలో భారీ అగ్నిప్రమాదం

**నేటి ప్రధాని పర్యటనపై అనుమానం**

జైపూర్,ఏప్రిల్20 రాజస్థాన్, బలోత్రా జిల్లాలోని పచ్‌పద్ర రిఫైనరీలో సోమవారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. మంగళవారం భారత ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ రిఫైనరీ ప్రారంభం కావాల్సి ఉంది. ఇలాంటి సమయంలో ఇందులో అగ్నిప్రమాదం జరిగింది. గాల్లో వందల అడుగుల ఎత్తు వరకు నల్లటి పొగ కమ్ముకుంది. పెద్ద సంఖ్యలో ఫైర్ ఇంజిన్లు చేరుకున్నాయి. మంటలను ఆర్పటం కోసం తీవ్రంగా శ్రమిస్తున్నాయి. అగ్ని ప్రమాదం జరగడానికి గల కారణాలు తెలియ రాలేదు. అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. పచ్‌పద్ర రిఫైనరీకి 2013 సెప్టెంబర్ 22వ తేదీన కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ శంకుస్థాపన చేశారు. ఆ సమయంలో అశోక్ గెహ్లాట్ రాజస్థాన్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. 37,230 కోట్ల రూపాయల వ్యయంతో రిఫైనరీ పనులు మొదలయ్యాయి. బీజేపీ

➢ మిగతా 2వ పేజిలో..

# కల్వకుంట్ల కుటుంబానికి కాలం చెల్లింది

- వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కూడా దక్కదు
- వచ్చే ఎన్నికల్లో రా...తేల్చుకుందాం
- కాళేశ్వరంలో లక్షకోట్లు మింగారు
- రైతు సంక్షేమం కాంగ్రెస్ విధానం
- రెండోవిడత రైతు భరోసా నిధులను విడుదల
- 2034 వరకు మళ్లీ కాంగ్రెస్‌దే అధికారం
- 2029లో నువ్వో.. నేనో తేల్చుకుందాం
- మహేశ్ గౌడ్, నా జోడీతో మళ్లీ అధికారం దక్కించుకుంటాం
- నస్తూర్‌పల్లి బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి



జయశంకర్‌భూపాలపల్లి,ఏప్రిల్20 తెలంగాణ రాజకీయా ల్లో మాటల యుద్ధం ముదిరి పాకాన పడింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన విమర్శలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత తీవ్రంగా స్పందించారు. కేసీఆర్ మళ్ళీ అధికారంలోకి వస్తానని భ్రమపడుతున్నారని, కానీ తెలంగాణలో ఆ కుటుంబం శకం శాశ్వతంగా ముగిసిపోయిందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన అవినీతి, అరాచక పాలనను ప్రజలు మర్చిపోలేదని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని ఎలాగైతే తిరస్కరించారో, 2029 ఎన్నికల్లోనూ అదే ఫలితం పునరావృతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. పెద్ద పెద్ద ప్రాజెక్టులు కట్టి రైతులకు నీరిచ్చింది కాంగ్రెస్ పార్టీ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పంటలకు గిట్టుబాటు ధర ఇచ్చే చట్టాన్ని తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ప్రజాపాలనలో రైతు ఉత్సవాల పేరుతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం నస్తూర్‌పల్లిలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో సీఎం పాల్గొన్నారు. సభావేదిక పైనుంచి రెండోవిడత రైతు భరోసా నిధులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన తొలిపార్టీ కాంగ్రెస్ అని అన్నారు. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించి ఏడాదిలోపే చేసి చూపించాం. 25.35 లక్షల మంది రైతుల ఖాతాల్లో రుణమాఫీ కింద రూ.22 వేల కోట్లు వేశాం. గత విడతలో రైతుభరోసా కింద 9 రోజుల్లోనే రూ.9 వేల కోట్లు వేశాం. ఇవాళ రెండో విడతగా రూ.5,700 కోట్లకుపైగా రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. మిగతా రూ.3,300 కోట్లు వచ్చే నెలలో రైతుల ఖాతాల్లో వేస్తాం. రాష్ట్రంలో

➢ మిగతా 2వ పేజిలో..

## తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేశారు



- ప్రజలఆశలపై మట్టి కొట్టారు
- అవినీతి అక్రమాలతో నట్టేట ముంచారు
- హరీష్ రావు విమర్శలపై మండిపడ్డ మంత్రి తుమ్మల

ఖమ్మం,ఏప్రిల్20 గత పది సంవత్సరాలు ప్రజలు తెచ్చుకున్న తెలంగాణలో ప్రజల ఆశలపై మట్టి కొట్టి మన్ను పోశారని బిఆర్ఎస్‌పై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. రాజకీయ పార్టీలను మోసం చేసి, ప్రజలను వంచించి, వ్యవస్థలను దోచుకున్నారని విమర్శించారు. అవినీతి, అక్రమాలతో రాష్ట్రాన్ని రావణ కాష్టం చేశారని మండిపడ్డారు. ఈ మేరకు మాజీ మంత్రి హరీశ్ రావుపై మంత్రి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. అన్ని రాజకీయ పార్టీల విలువలను

➢ మిగతా 2వ పేజిలో..

## జమ్ముకాశ్మీర్‌లో ఘోర ప్రమాదం

**బస్సు బోల్తాపడి 15మంది మృతి**

శ్రీనగర్,ఏప్రిల్20 జమ్మూ కాశ్మీర్ కాగోర్ట్ సమీపంలోని రామ్‌నగర్–ఉదంపూర్ జాతీయ రహదారిపై బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 15 మంది ప్రయాణికులు మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య చికిత్స కోసం వారిని ఉదంపూర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ ప్రమాద ఘటనపై సమాచారం అందుకోగానే జిల్లా ఉన్నతాధికారులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అతివేగం

➢ మిగతా 2వ పేజిలో..

# మళ్లీ తెలంగాణ నాటి ఉద్యమ పరిస్థితులు

- పునర్నిర్మాణ మహాయజ్ఞంలో భాగస్వాములు అవుదాం
- అన్నింటా దరిద్రం తాండవిస్తోంది
- ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో కాంగ్రెస్ మోసం
- రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు మొదలుకుని అందరికీ దగా
- యూరియా కోసం మళ్లీ క్యూలు కట్టాల్సిన దుస్థితి
- రెండేళ్లయినా ఒక్క నిర్మాణాత్మక పనిలేదు
- ప్రాజెక్టులను పడావు పెట్టారు..కరెంట్‌కు ఎగనామం పెట్టారు
- భూకబ్జాలు..అవినీతి తాండవిస్తోంది



- జగిత్యాల సభలో కెసిఆర్ విమర్శలు

జగిత్యాల,ఏప్రిల్20 తెలంగాణ ఉద్యమం నాటి పరిస్థితులు మళ్లీ దాపురించాయని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సమస్యలన్నీ చుట్టుముట్టాయని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు వ్యాఖ్యానించారు. తెలంగాణ పునర్నిర్మాణ మహాయజ్ఞంలో అందరూ కలసి రావాలని పిలుపుపిచ్చారు. ఏ వర్గం కూడా ఇప్పుడు సంతోషంగా లేరని అన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగులు మొదలుకుని అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. ప్రాజెక్టులను పడావు పెట్టారని అన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసమే బీఆర్ఎస్‌లో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి చేరారని తెలిపారు. 45 ఏళ్ల నుంచి జీవన్‌రెడ్డితో తమకు స్నేహం ఉందని ప్రస్తావించారు. సోమవారం జగిత్యాలలో కేసీఆర్ పర్యటించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో కేసీఆర్ సమక్షంలో జీవన్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్ ప్రసంగించారు. రెండేళ్లలో ఒక్క నిర్మాణాత్మక పని కూడా కాంగ్రెస్ చేపట్టలేదన్నారు. ఉద్యమనాటి పరిస్థితులు మళ్లీ దాపరించాయని, ఎరువుల

➢ మిగతా 2వ పేజిలో..



## 20 మాసాలుగా కాంగ్రెస్‌లో మానసిక క్షోభ

- కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తే ఇదా శిక్ష
- భావోద్వేగానికి గురయిన మాజీమంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల,ఏప్రిల్20 క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఇన్నేళ్లు కాంగ్రెస్ పార్టీలో కొనసాగానని మాజీ మంతంరి జీవన్ రెడ్డి తెలిపారు. కానీ 20 మాసాలు నా ఉసురుపోసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతకాలం ఈ మానసిక క్షోభ భరించాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ బలోపేతానికి నాలుగు దశబ్దాలు పోరాడితే చివరకు దక్కింది ఏంటి.. నా జీవితం చివరి దశలో ఈ మానసిక్ష క్షోభ ఏంటని జీవన్ రెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. ఈ సమయంలో కేసీఆర్ నాకు చెయ్యిందించి అండగా ఉన్నారని తెలిపారు.జగిత్యాలలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. కేసీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. నా ప్రజా జీవితంలో ఇది ఒక మలుపుగా భావిస్తున్నానని రెడ్డి తెలిపారు. మీ అందరి అండదండలతో ఈ స్థాయికి ఎదిగానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ చూపెట్టిన వివక్షతో బీఆర్ఎస్ పార్టీలో

➢ మిగతా 2వ పేజిలో..

### 20 మాసాలుగా కాంగ్రెస్‌లో

# మానసిక క్షోభ

➤ మొదటి పేజీ తరువాయి

చేరానని స్పష్టం చేశారు. నేనేదో ఆశించి పార్టీ మారలేదని స్పష్టం చేశారు. నాలుగు దశాబ్దాల్లో ఎన్నో పదవులు చూశానని అన్నారు. రాష్ట్రానికి పట్టిన శని వీడాలని ఉద్దేశంతోనే పార్టీలో చేరానని చెప్పారు. బీఆర్ఎస్ ఆవిర్భావ సందర్భంలోనే కేసీఆర్ తనను పార్టీలోకి ఆహ్వానించారని జీవన్ రెడ్డి తెలిపారు. కానీ క్రమశిక్ష కలిగిన వ్యక్తిగా కాంగ్రెస్‌లోనే కొనసాగానని పేర్కొన్నారు. ఉద్యమ రథసారథిగా కేసీఆర్ తెలంగాణ సాధించారని అన్నారు. అలాంటి వ్యక్తితో పనిచేసే అవకాశం తనకు వచ్చిందని తెలిపారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని జీవన్ రెడ్డి విమర్శించారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా కేసీఆర్ రైతుబంధు ప్రవేశపెట్టారని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు ఎగ్గొట్టిందని అన్నారు. కేసీఆర్ కల్యాణలక్ష్మీ పేరుతో రూ. లక్ష ఆర్థిక సాయం చేశారని తెలిపారు. అయితే కాంగ్రెస్ రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తామన్నారని గుర్తుచేశారు. కానీ ఉన్న పథకాన్నే ఊడగొట్టే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేయడం లేదని విమర్శించారు. కేసీఆర్‌తో తనకు మంచి అనుబంధం ఉందని తెలిపారు. బోర్నపల్లి నిర్మాణానికి రూ.70 కోట్లు మంజూరు చేశారని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాను చేసిన ఘనత కేసీఆర్‌ది అని కొనియాడారు. కేసీఆర్ జగిత్యాలకు మెడికల్ కాలేజీ ఇచ్చారని తెలిపారు. వైద్య సేవలను విస్తరించారని పేర్కొన్నారు. గురుకుల ఆశ్రమ పాఠశాలలను ఏర్పాటు చేశారని చెప్పారు. గిరిజనులకు రిజర్వేషన్లను కూడా పెంచారని అన్నారు.

# జమ్ముకాశ్మీర్‌లో ఘోర ప్రమాదం

కారణంగా బస్సు డ్రైవర్ నియంత్రణ కోల్పోవడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రత్యక్ష సాక్ష్యులు వెల్లడించారు. సోమవారం రామ్‌నగర్ నుంచి ఉదంపూర్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాద ఘటనపై ఉదంపూర్ జిల్లా ఉన్నతాధికారులతో స్థానిక ఎంపీ, కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారు. ఈ ప్రమాదంపై ఆయన ఆరా తీశారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. తీవ్రంగా గాయపడిన వారికి అత్యవసర వైద్య సహాయం కోసం ఎయిర్ అంబులెన్స్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. మరోవైపు జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఈ ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితులకు సాధ్యమైన మేరకు అన్ని సహాయ సహకారాలు అందించాలని జిల్లా ఉన్నతాధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా ద్వారా జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా స్పందించారు.

## దక్షిణ కొరియా ద్వైపాక్షిక సంబంధాలు బలోపేతం

పేర్కొన్నారు. చిప్స్ నుంచి షిప్స్ వరకు, ట్యాలెంట్ నుంచి టెక్నాలజీ వరకు, ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి ఎనర్జీ వరకు.. ఇలా వివిధ రంగాల్లోని అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా దక్షిణ కొరియాతో భాగస్వామ్యం చేసుకుంటున్నట్టు తెలిపారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య సుమారు 27 బిలియన్ డాలర్లుగా ఉన్న వాణిజ్యాన్ని 2030 నాటికి 50 బిలియన్ డాలర్లకు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ప్రధాని తెలిపారు. ఈ సమావేశంలో పలు కీలక ఒప్పందాలు కూడా కుదిరాయి. ముఖ్యంగా పారిశ్రామిక రంగం, టెక్నాలజీ, ఎనర్జీ, క్రిటికల్ మినరల్స్ వంటి రంగాల్లో పరస్పరం సహకరించుకునేందుకు ఇరు దేశాలు అంగీకరించాయి. అలాగే ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం రెండు దేశాలు కలిసి పనిచేస్తాయని మోదీ తెలిపారు.

## ప్రారంభానికి ఒకరోజు ముందు రాజస్థాన్ రిఫైనరీలో భారీ అగ్నిప్రమాదం

➤ మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రధాని నరేంద్ర మోదీ 2018 జనవరి 16వ తేదీన ప్రాజెక్ట్ పనులను మరోసారి ప్రారంభించారు. హిందూస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్, రాజస్థాన్ ప్రభుత్వం సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టాయి. భారతదేశంలో మొదటి గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ రిf÷నైరీ కమ్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్ ఇదే కావటం విశేషం.

## సిఎం రేవంత్‌తో నార్వే బృందం భేటీ



హైదరాబాద్, ఏప్రిల్ 20 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నార్వే రాయబారి హెచ్.ఈ. మే-ఎలిన్ స్టెనర్ ప్రతినిధి బృందం కలిసింది. జూబ్లీ హిల్స్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలపింది. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి, పెటుబడులు తదితర పలు అంశాలు ప్రస్తావనకు వచ్చాయి.

# కల్వకుంట్ల కుటుంబానికి కాలం చెల్లింది

➤ మొదటి పేజీ తరువాయి

3.5 కోట్ల మంది పేదలకు సన్నబియ్యం ఇస్తున్నాం. పేదలకు సన్న బియ్యం ఇవ్వాలనే ఆలోచన గతంలో ఎవరికైనా వచ్చిందా? అన్నారు. గతంలో వైఎస్ఆర్- డి.శ్రీనివాస్ జోడీ కాంగ్రెస్‌ను వరుసగా ఎలా గెలిపించిందో, ఇప్పుడు తాను, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కలిసి రెండోసారి కాంగ్రెస్‌ను విజయతీరాలకు చేరుస్తామని ఆయన శపథం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే సుప్రీం అని, వారిచ్చిన తీర్పును గౌరవించకుండా కేసీఆర్ ఇంకా అహంకారంతో మాట్లాడటం ఆయన భ్రమలకు నిదర్శనమని రేవంత్ మండిపడ్డారు. కేసీఆర్ వ్యాఖ్యలు 'చిల్లర మాటలు' అంటూ కొట్టిపారేసిన సీఎం, రాష్ట్ర ప్రజలు కల్వకుంట్ల కుటుంబాన్ని ఎప్పటికీ క్షమించరని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులే తమను మళ్లీ గెలిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి కాలం చెల్లిందని, ఇకపై తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ హవా మాత్రమే కొనసాగుతుందని రేవంత్ రెడ్డి కార్యకర్తల సాక్షిగా ప్రకటించారు. విపక్షాల విమర్శలకు తాము చేసే అభివృద్ధే సమాధానం చెబుతుందని,

క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. రైతు భరోసా రెండో విడత నిధులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. 40 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఇస్తున్నామని స్పష్టం చేశారు. రైతు సంక్షేమం.. కాంగ్రెస్ నినాదమే కాదు, విధానమని ఉద్ఘాటించారు. పంటలకు గిట్టుబాటు ధర తీసుకొచ్చిందే కాంగ్రెస్ అని వ్యాఖ్యానించారు. వరికి రూ.500 బోనస్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని నొక్కిచెప్పారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పర్యటించారు. అక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా కూడా ఊడగొడతామని హెచ్చరించారు. కాళేశ్వరంలో రూ.లక్ష కోట్లు ముంచారని ఆగ్రహించారు. కేసీఆర్‌కు ఉరి వేసినా తప్పులేదని హెచ్చరించారు. వరుస ఎన్నికల విజయంతో ఆయనకు ఘోరీ కట్టామని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో తేల్చుకుందాం.. దమ్ముంటే రావాలని సవాల్ విసిరారు. ప్రజాపాలనో.. పాపాల భైరవుడో తేల్చుకుందామని వార్నింగ్ ఇచ్చారు. బీఆర్ఎస్ ఘోరీపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. 2034 వరకు కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కార్యకర్తల సాక్షిగా ఇదే తన సవాల్ అని పేర్కొన్నారు. ప్రజాపాలన ఎందుకు పోవాలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి చెప్పాలని ప్రశ్నించారు. పేదలకు సన్నబియ్యం ఇస్తున్నందుకు ప్రజాపాలన పోవాలా? అని నిలదీశారు. కేసీఆర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇచ్చారా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. కేసీఆర్ హయాంలో రూ.20 లక్షల కోట్లు ఖర్చు చేశారు కానీ 20 వేల ఇళ్లు కూడా ఎందుకు కట్టలేదని నిలదీశారు. 4.5 లక్షల ఇళ్లు ఇచ్చినందుకు ప్రజాపాలన పోవాలా? అని ప్రశ్నించారు. జీవన్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వనందుకు ప్రజాపాలన పోవాలా? అని నిలదీశారు. ప్రజాపాలన పోవాలి.. పాపాల భైరవుడు రావాలని జీవన్‌రెడ్డి అంటున్నారని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజలు గడీల పాలన పోవాలనే కాంగ్రెస్ పాలన తెచ్చుకున్నారని ప్రస్తావించారు. జీవన్‌రెడ్డి మాజీ సీఎం ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి నాదెండ్లతో జతకట్టారని విమర్శించారు. జగిత్యాల కాంగ్రెస్ కార్యకర్తలు జీవన్‌రెడ్డిని పల్లకీపై మోశారని ప్రస్తావించారు. తమ ప్రభుత్వం గడీలకు ఊడిగం చేయాలా? అని ప్రశ్నించారు. గతంలో ఆడబిడ్డలు బతుకమ్మ చీరలు కట్టి పండుగ చేసుకున్నారా? అని నిలదీశారు. కేసీఆర్ హయాంలో పేదలకు సన్నబియ్యం ఇవ్వాలని ఎప్పుడైనా ఆలోచించారా..? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. వాస్తు బాగా లేదని బాగున్న సచివాలయం కూల్చి కొత్తగా కట్టుకున్నారు. బిడ్డ, కొడుకు, తండ్రి ఇలా తలో ఫామ్‌హౌస్ కట్టుకున్నారు. పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాలనే ఆలోచన ఏనాడైనా వచ్చిందా?పేదలు.. దొరల గడీల ముందు ఊడిగం చేస్తూ అలాగే ఉండాలని భావించారు. పేదలు కట్టుకోవడానికి పనికిరాని బతుకమ్మ చీరలు పంచారు. వేములవాడకు రూ.100 కోట్లు ఇస్తానని ప్రకటించి.. పదేళ్లలో ఒక్క రూపాయి ఇవ్వలేదు. కేసీఆర్.. నీ ప్రతిపక్ష హోదా ఊడగొట్టకపోతే నా పేరు మార్చుకుంటా. కార్యకర్తల సాక్షిగా ఇదే నా సవాల్. 2029లో నువ్వో.. నేనో తేల్చుకుందాం' అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# మళ్లీ తెలంగాణ నాటి ఉద్యమ పరిస్థితులు

బస్తాలకు మళ్లీ క్యూలో చెప్పులు పెట్టాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. కరెంట్ ఆగం అయ్యిందని, మిషన్ బగీరథ మూలన పడిందన్నారు. పెట్టిన ఇల్లులాగా ఉన్న తెలంగాణను అప్పగి÷-తే సర్వనాశనం చేశారని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పేరు ఎక్కడా ఎత్తకుండా కాంగ్రెస్ పాలనపై ధ్వజమెత్తారు. తెలంగాణ రాకముందు ఈ ప్రాంతంలో భయంకర పరిస్థితులు ఉండేవని కెసిఆర్ వ్యాఖ్యానించారు. గతంలో తెలంగాణ పదం పలకడానికే భయపడే రోజులు ఉండేవని పేర్కొన్నారు. భిన్న రాజకీయ పార్టీల వల్లే జీవన్‌రెడ్డి, తాము వేర్వేరుగా పనిచేశామని అన్నారు. జీవన్‌రెడ్డి గుండెధైర్యంతో నిర్ణయం తీసుకున్నారని చెప్పారు.జీవన్‌రెడ్డిని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని వెల్లడించారు. ఆయన ప్రజాజీవితం ఎంతోమందికి ఆదర్శమని ప్రశంసించారు. జీవన్‌రెడ్డి చేరికతో బీఆర్ఎస్‌కు ఊపు వస్తోందన్నారు.జీవన్‌రెడ్డితో కలిసి అన్నదమ్ముల్లా పనిచేస్తామని వివరించారు. బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా జీవన్‌రెడ్డికి తక్షణ బాధ్యతలు ఇస్తామని స్పష్టం చేశారు. కరీంనగరే కాదని.. చుట్టుపక్కల జిల్లాల్లోనూ జీవన్‌రెడ్డి పనిచేయాలని సూచించారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జీవన్‌రెడ్డి కీలక బాధ్యతల్లో ఉంటారని పేర్కొన్నారు. తెలంగాణ పదాన్నే నిషేధించే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. మన నీళ్లు, వనరులను దోపిడీ చేశారని ధ్వజమెత్తారు. కొన్ని పార్టీల తీరుతో ఆవేశం, దు:ఖం వచ్చేదని చెప్పుకొచ్చారు. పాలమూరు లాంటి జిల్లాల్లో 90 శాతం వలసలే ఉన్నాయని ప్రస్తావించారు. గంజి కేంద్రాలు పెట్టిన అధ్వాన స్థితికి తెలంగాణను చేర్చారని తెలిపారు. కరెంట్ లేదు.. నీళ్లు లేవు.. దారుణ పరిస్థితులు ఉండేవని అన్నారు. మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్లు చంద్రబాబు కరెంట్ ఛార్జీలు పెంచారని చెప్పారు. కరెంట్ ఛార్జీలపై నిరసన తెలిపితే బషీర్‌బాగ్‌లో కాల్చి చంపారని విమర్శించారు. బషీర్‌బాగ్ ఘటనతోనే తెలంగాణ జెండా పట్టుకుని ఉద్యమం చేశానని ప్రస్తావించారు. బక్కపలచనోడు, ఇతనితో ఏమవుతుందని హేళన చేశారని గుర్తుచేశారు. మొక్కవోని దీక్షతో తెలంగాణ మొత్తం తిరిగి ఉద్యమించానని ఉద్ఘాటించారు. మాజీ సీఎం రోశయ్య 14ఈ జీవో తెస్తే ఉద్యోగ గర్జన చేపట్టామని ప్రస్తావించారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో అంటూ దీక్ష చేపట్టానని తెలిపారు. తన దీక్షతో పార్లమెంట్ అల్లకల్లోలమైందని అన్నారు. మాజీ కేంద్రమంత్రి చిదంబరం వచ్చి తెలంగాణ ఇస్తామని ప్రకటన చేశారని తెలిపారు. ఆంధ్రోళ్ల ఒత్తిడితో మళ్లీ అడ్డంపడితే పోరాడామని చెప్పుకొచ్చారు. తెలంగాణ వచ్చాక అందరినీ కలుపుకుని ప్రణాళికతో ముందుకెళ్లామని అన్నారు. కాకతీయ రాజుల పేరుతో చెరువులు బాగుచేసుకున్నామని తెలిపారు. పదేళ్లలో ఎన్ని చేశామో మీరే చూశారని ప్రస్తావించారు. మిషన్ భగీరథ పూర్తికాకపోతే ఓట్లు వేయొద్దని అసెంబ్లీలోనే చెప్పానని అన్నారు. ఐదేళ్లలోనే మిషన్ భగీరథ పూర్తిచేసి మంచినీళ్లు ఇచ్చామని వ్యాఖ్యానించారు. ఇప్పుడు మిషన్ భగీరథకు ఏం రోగం పుట్టింది? అని ప్రశ్నించారు. ఇప్పుడు మిషన్ భగీరథ ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ చావాలి అంటూ ఇప్పుడు మాట్లాడుతున్నారని అన్నారు. తాను విమర్శించే వారు వెయ్యి జన్మలెత్తినా తాను చావనని తెలిపారు. పిల్లి శాపాలకు ఉట్లు తెగుతాయా అని ఎద్దేవా చేశారు. చావాలంటూ మీరు శాపాలు పెడితే తాను చస్తానా? అని ప్రశ్నించారు. చివరి శ్వాస ఉన్నంతవరకు పనిచేస్తానని స్పష్టం చేశారు. ఇప్పుడు తెలంగాణలో కరెంట్ వస్తోందా? అని ప్రశ్నించారు. పంటపొలాలు ఎండిపోయి ప్రజలు ఏడుస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఓట్లు వేసేటప్పుడు ఉల్టాపల్టా కావొద్దని అప్పుడే చెప్పానని ప్రస్తావించారు. వీళ్లు రైతుబంధుకు రాంరాం.. దళితబంధుకు జైభీమ్ అంటారని చెప్పానని అన్నారు. ఒక్కసారే వెయ్యాల్సిన రైతుబంధును ఒక్కో ఎకరానికి ఒకసారి ఇస్తున్నారని ధ్వజమెత్తారు. గతంలో మేం ఒకేసారి రైతుబంధు వేసేవాళ్లమని చెప్పుకొచ్చారు. వీళ్లు నోటికొచ్చిన మాటలు.. ఇష్టమొచ్చిన కథలు చెప్పారని అన్నారు. వీళ్ల మాటలు నమ్మి ప్రజలు మోసపోయారని.. ఇప్పుడు గోస పడుతున్నారని చెప్పారు. 1.7 శాతం ఓట్ల తేడాతోనే మనం ఓడిపోయామని ప్రస్తావించారు. మనవాళ్లు అటూ ఇటూ దూకినా తాను ఎక్కడా మాట్లాడలేదని అన్నారు.

తాము రూ.73 వేల కోట్ల రైతుబంధు ఇచ్చామని పేర్కొన్నారు. తమ హయాంలో ఎకరం రూ.2 కోట్ల నుంచి 3 కోట్లు ఉండేదని ప్రస్తావించారు. ఇప్పుడు అమ్మేవాళ్లు ఉన్నారు కానీ.. కొనేవాళ్లే లేరని చెప్పారు. యూరియా బస్తాలు కూడా ఇవ్వడం చేతకావడం లేదని మండిపడ్డారు. యాప్‌ల పేరుతో కాళ్లకు వాపులు తప్ప ఏమీ లేదని విమర్శించారు. జగిత్యాలలో కేసీఆర్ సభ పెడితేనే.. రెండోవిడత రైతుబంధు ఇస్తున్నారని తెలిపారు. మళ్లీ తాను సభ పెడితేనే మూడోవిడత రైతుబంధు ఇస్తారా..? అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో హైడ్రాను తీసుకొచ్చారని.. నిజామాబాద్‌లోనూ తెస్తామని అంటున్నారని ప్రస్తావించారు. పేదల ఇళ్లను కూల్చివేయడమేనా? ఈ ప్రభుత్వ పని నిలదీశారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైడ్రాను ఎత్తిపారేస్తామని అన్నారు. హైడ్రా ఎత్తివేతపైనే తన తొలి సంతకం ఉంటుందని స్పష్టం చేశారు. మూసీ కోసం వేల ఇళ్లు కూల్చేస్తారా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసేది రియల్ ఎస్టేట్ వ్యాపారమేనని ఆరోపించారు. మూసీ సుందరీకరణ వద్దంటలేం.. కానీ.. పేదల ఇళ్లు కూల్చివేత దేనికి? అని నిలదీశారు. రైతులకు నష్టమనే మీటర్లు పెట్టేందుకు తాము ఒప్పుకోలేదని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీకి మోకరిల్లి మీటర్లు పెడుతున్నారని.. మీటర్ల ఏర్పాటుపై యుద్ధం చేస్తామని కేసీఆర్ హెచ్చరించారు. బిఆర్ఎస్ నాయకులు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెచ్చుకున్న తెలంగాణను ఆగం చేశారు

➤ మొదటి పేజీ తరువాయి

కాదని, పూర్వీకుల మాట పక్కన పెట్టి అహంకారంతో, దౌర్జన్యంతో పాలన చేశారని మంత్రి అన్నారు. ఒక్కొక్కరిపై వందల కేసులు పెట్టి, కబ్జా కోరులు కబ్జా చేసిన స్థలంలో మీటింగ్ పెట్టి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారని తుమ్మల వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌లో కాలేశ్వరరావు అనే హరీశ్ రావు రాజకీయ భవిష్యత్తు అంధకారం లో ఉందని, ఏం చేయాలో దిక్కు తోచని స్థితిలో మాజీ మంత్రి మాట్లాడుతున్నారని విమర్శించారు. టీఆర్ఎస్‌లో గతంలో జరిగిన, ప్రస్తుతం జరుగుతున్న అవమానాలతో ఆయన మానసిక స్థితి సరిగా లేదన్నారు. హరీశ్ రావు మానసిక వేదనతో బాధపడుతున్నారని, అది దౌర్భాగ్యమో లేక మరేదైనా కావచ్చని మంత్రి అన్నారు. ఆయనకు ఒక్కటే పని.. ఎక్కడికి వెళ్లినా ఒకే ఆవు కథ, ఒకే రికార్డింగ్ క్యాసెట్ వినిపించడమని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పదవి పోయిన బాధలో, అస్తిత్వంతో టీఆర్ఎస్ నాయకులు ఇతర పార్టీలను విమర్శిస్తున్నారని తుమ్మల తెలిపారు. 'మీ అహంకారంతో రాష్ట్రంలో వ్యవస్థలను సర్వనాశనం చేశారు. మీరు, మీ కుటుంబం, మీ తాబేదారులు రాష్ట్రాన్ని దోచుకున్నారు' అని ఆరోపించారు. ప్రజలు అధికారానికి దూరం పెట్టినా బీఆర్ఎస్‌కు బుద్ధి రాలేదని విమర్శించారు. సీతారామ సాగర్ ప్రాజెక్టు గురించి మాట్లాడే హక్కు బీఆర్ఎస్ లేదన్నారు. 'సీతారామ నా రాజకీయ ఆకాంక్ష.. నా జీవిత లక్ష్యం' అని స్పష్టం చేశారు. పూజ్యులు రాజశేఖర్ రెడ్డి దుమ్ముగూడెం పేరుతో పనులు చేపట్టారని.. ఆయన మరణానంతరం ఆగిపోయిందని చెప్పారు. కేంద్రం, సీడబ్ల్యూసీ అనుమతి లేకుండా రూ.8 వేల కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. బ్యాలెన్స్ రిజర్వాయర్ ఉండాలంటే కాదని.. గోదావరినే రిజర్వాయర్‌గా చూపించారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ చేపట్టిన ప్రాజెక్ట్ డిజైన్ లోపభూయిష్టంతో, కమీషన్ల కోసం అవసరమైన పనులు మాత్రమే చేపట్టారని మంత్రి విమర్శించారు. తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి వంద కోట్లతో గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌లో నింపామన్నారు. సత్తుపల్లి టన్నెల్‌కు రేవంత్ రెడ్డి రూ.1500 కోట్లు ఖర్చు చేస్తున్నారని తెలిపారు. కనీసం హెడ్ వర్క్స్ లిఫ్ట్ కూడా బీఆర్ఎస్ పూర్తి చేయలేకపోయిందని.. వారి నిర్వాకంతో జూలూరుపాడు టన్నెల్‌కు ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకురావాల్సి వస్తోందని చెప్పారు. ఎన్నికల ముందు వందల పనులకు శంకుస్థాపన చేసి ప్రజలను మోసం చేశారని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి పెద్ద మనస్సుతో ఆ పనులన్నీ పూర్తి చేయిస్తున్నారని వివరించారు. హరీశ్ హెల్త్ మినిస్టర్‌గా తన పోర్ట్‌ఫోలియోలో సీఎం రిలీఫ్ ఫండ్ దండుకున్నారని, చివరకు దళిత బంధు కూడా దోచుకున్నారని ఆరోపించారు. 'మీ దోపిడీ, అవినీతిని గుర్తించి ప్రజలు మీకు చరమగీతం పాడారు. బతికి ఉండగా మీరు అధికారంలోకి రారు' అని స్పష్టం చేశారు. 'హరీశ్‌కు అక్కడ టీఆర్ఎస్‌లో స్థానం లేదు. మొన్న వరంగల్ మీటింగ్‌లో కూడా నిన్ను పక్కన పెట్టారు. కనీసం నీ ఫోటో కూడా వరంగల్‌లో లేదు. కాలేశ్వరరావు పేరు పెట్టుకున్న నీకు కాళేశ్వరం ప్రారంభోత్స వానికి కనీసం పిలుపు లేదు. అక్కడ నీకు చోటు లేదు. రెండేళ్ల క్రితం మంత్రివర్గంలో నీ పేరు లేదని గుర్తు చేశారు. రుణ మాఫీ చేసి ముఖ్యమంత్రి రేవంత్ చరిత్ర సృష్టించారని మంత్రి తుమ్మల వెల్లడించారు. 21 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమయ్యాయని తెలిపారు. రుణ మాఫీపై విమర్శలు చేసే హక్కు హరీశ్‌కు లేదన్నారు. భారతదేశంలో రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. కబ్జాలు, కమీషన్ల గురించి బీఆర్ఎస్‌కు తెలిసినంత ఏ పార్టీకి తెలియదన్నారు. సిద్దిపేటలో ఆరు నెలల్లో అత్యాధునిక టెక్నాలజీతో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మించామని చెప్పారు. భవిష్యత్తులో కూడా తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తామని తెలిపారు. అవినీతి పరుల విమర్శలు, శాపనార్థాలు పట్టించుకోమని స్పష్టం చేశారు. రెండేళ్ల పాలనలో అసాధ్యాన్ని సుసాధ్యం చేశామని, రాష్ట్రంలో అన్ని వర్గాలు, అన్ని జాతులకు న్యాయం చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తెలంగాణ ఉద్యమకారులకు కృతజ్ఞతలు..

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (రిజిస్టర్డ్) సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కే.వీ. కృష్ణారావు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 (అక్షరం న్యూస్)

ఖమ్మం : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (రిజిస్టర్డ్) సంఘం పిలుపుమేరకు ఖమ్మం జిల్లా నుండి వెళ్లి సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఉద్యమకారునికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలను తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కే.వీ.కృష్ణారావు , ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య తెలిపారు . కల్వకుంట్ల కవిత కు ప్రత్యేక కృతజ్ఞతలు..సెక్రటేరియట్ ముట్టడికి వెళ్లిన తెలంగాణ ఉద్యమకారును హైదరాబాదులో పోలీసులు అరెస్టు చేసి మెహిదీపట్నం పోలీస్ స్టేషన్ లో ఉంచారని తెలుసుకొని పరామర్శించడానికి వచ్చిన శ్రీమతి కల్వకుంట్ల కవిత కు తెలంగాణ ఉద్యమకారుల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కే.వీ. కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు . లేని పక్షంలో ప్రజా ప్రతినిధులను అడుగు అడుగున నిలదీయావలసి వస్తుందని హెచ్చరించారు . ముందు ముందు ఇలాగే ఉద్యమకారులు సహకరించాలని కోరారు .

## నేత్ర అవయవ దేహ దానం మానవ మనుగడ కు మహోపకారం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 20 ఇలా అక్షరం న్యూస్

సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్జిటు విటిసి టూ లో నేత్ర అవయవ శరీర దానాలపై సోమవారం అవగాహన కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సీ హెచ్ లింగమూర్తి నేత్ర, అవయవ, దేహ దానం మహా దానం అని కోట్ల రూపాయలు పెట్టిన మార్కెట్లో దొరకని నేత్ర, అవయవాలు మరణాన్తరమే మట్టి పాలు, బుగ్గి పాలు కాకుండా దానం చేయడం వలన ఎందరి జీవితాలలో వెలుగులు నింపవచ్చునీ తెలిపారు.,నిర్వహించబడినది.సింగరేణి ఉద్యోగులు మరియు ఐటిఐ ఆప్రెంటిస్ లు 75మంది ముందుకు రాగా వారికి డోనార్ కార్డ్స్ అసిస్టెంట్ ట్రైనింగ్ మేనేజర్ విశ్వనాథ్ గారి ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సదాశయ పట్టణ అధ్యక్షులు వెల్ది అనంత రాములు,కాసర్ల రాజమహేంద్ర రెడ్డి, మరియు వీ టి సి అధ్యాపక బృందం పాల్గొన్నారు

## జనగామలో పక్షవాతంతో బాధపడుతున్న మాజీ కళాకారుడికి ఆర్థిక సాయం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: పక్షవాతంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మాజీ అరుణోదయ కళాకారుడు సంబోదు కొమురయ్యను పలువురు మాజీ ఉద్యమకారులు పరామర్శించి సహాయం అందించారు. ఈ సందర్భంగా పాలకుర్తికి చెందిన డాక్టర్ బండారి రాజలింగయ్య రూ.5,000 ఆర్థిక సాయం అందజేసి మానవతను చాటుకున్నారు.

సింగరేణి ఏరియా వర్క్‌షాప్‌లో కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న రాజలింగయ్యకు, కళాకారుడు జనగామ రాజనర్సు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి తన మిత్రులతో కలిసి కొమురయ్యను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, కుటుంబానికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా రాజలింగయ్య మాట్లాడుతూ, సంబోదు కొమురయ్య ఒక వ్యక్తి మాత్రమే కాకుండా ప్రజల కోసం అహర్నిశలు శ్రమించిన గొప్ప ఉద్యమకారుడని గుర్తుచేశారు. పల్లెల్లో దోపిడీ, అంటరానితనం, సామాజిక అసమానతలపై కళారూపాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని అన్నారు. యువతకు విద్య ప్రాధాన్యతను తెలియజేయడంలో, మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై అవగాహన కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు.ప్రత్యేక తెలంగాణ సాధనలో కూడా కొమురయ్య తన వంతు పాత్ర పోషించారని, కళా ప్రదర్శనల ద్వారా ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తి నింపారని రాజలింగయ్య పేర్కొన్నారు. అలాంటి మహానుభావుడు ప్రస్తుతం అనారోగ్యంతో ఇబ్బందులు పడటం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మానవతా దృక్పథంతో స్నేహితులు, బంధుమిత్రులు ముందుకు వచ్చి కొమురయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని రాజలింగయ్య విజ్ఞప్తి చేశారు

# ప్రజా పాలనలో రైతు ఉత్సవాలు...

- రైతు భరోసా నిధుల విడుదల..
- ముఖ్యఅతిథిగా హాజరైన ..
- వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్...

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 (అక్షరం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతాంగానికి రెండో విడత రైతు భరోసా నిధుల వర్చువల్ గా విధుల చేస్తున్నారు అట్టి కార్యక్రమాన్ని రైతులలో కలిసి వైరా నియోజకవర్గ



కేంద్రం సోమవరం క్లస్టర్ రైతు వేదిక నందు శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ప్రతి రైతుకు న్యాయం చేయాలని ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నది దాంట్లో భాగంగా రైతులకు రైతు భరోసా తో పాటు వరి ధాన్యానికి కింటాకు 500 రూపాయల



బోనస్ అందిస్తూ ప్రతి వరి ధాన్యం గింజను కొనుగోలు చేసి రైతుకు భరోసాను కల్పిస్తుంది ఒకపక్క రైతు సంక్షేమ, వారి అభివృద్ధి మరియు రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలను కృతనిశ్చయంతో అమలు చేస్తూ ప్రజా పాలన అమలుచేస్తుంది. అని అన్నారు... ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, ప్రజా ప్రతినిధులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



# గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవే టోల్ ఫీజు తో అధికారికంగా ప్రారంభం ...






ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 (అక్షరం న్యూస్)

వైరా: వాహనదారులు కొంత కాలం గా ఎదురు చూస్తున్న ఖమ్మం నుండి దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ హైవే



ని సోమవారం జాతీయ రహదారుల అథారిటీ అధికారులు ప్రారంభించారు. ఖమ్మం నుండి దేవరపల్లి వెళ్ళి గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవే ఎగ్జిట్ నెంబర్ 4 (వైరా, మధిర,) వద్ద టోల్ ట్యాక్స్ బూత్ ప్రారంభించి ప్రారంభించారు. ఖమ్మం సమీపం లోని ధ్వంసలాపురం వద్ద మునేటి పై బ్రిడ్జి నిర్మాణ పనులు ఇంకా పూర్తి కానందున అధికారులు వైరా సమీపం లోని సోమవరం వద్ద నుండి దేవరపల్లి వరకు వెళ్ళుటకు వాహనాలకు టోల్ ఫీజు తో అనుమతిస్తూ ప్రారంభించారు. కాగా ఇప్పటివరకు టు వీలర్స్, ఆటో సర్వీస్ లు తిరిగినవి. ఇకపై టు వీలర్స్, ఆటో వాలాలు , ప్రయాణించారు. ఇకపై ట్రాక్టర్లతో సహా ఈ రోడ్డు ఎక్కే అవకాశం ఉండదని అధికారులు స్పష్టం చేశారు. కాని అధికారుల పేర్లు హోదాలు మీడియాకు వెల్లడించ లేదు.

మునేటి బ్రిడ్జి పూర్తి అయిన తర్వాత కేంద్రమంత్రులు,రాష్ట్ర మంత్రులు అధికారులు పూర్తి స్థాయి హంగామా తో ఖమ్మం దగ్గరే మరో సారి ప్రారంభ కార్యక్రమం ఉన్నందున సోమవారం సాదాసీదాగా రోడ్డు ను ప్రారంభించి వెళ్లినట్లు తెలుస్తుంది.



# గ్రామ దేవాలయానికి చెందిన జర్నీ ఆవుకి ఘనంగా అంత్యక్రియలు..

- ▪కుటుంబంలో మనిషికి అంత్యక్రియలు
- ఎలా చేస్తారు డప్పు వాయిద్యాలతో అంతిమ వీడ్కోలు.





ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20/ వైరా (అక్షరం న్యూస్)

వైరా మండలం కేజీ సిరిపురం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి చెందిన జర్నీ ఆవు అనారోగ్యంతో మృతి చెందింది.ఈ విషయం తెలిసిన గ్రామస్తులు ఊరంతా కలిసి పెంచుకున్న ఆవు గడప గడపకు వచ్చి ఇచ్చిన ఆహారం తిని వెళ్లే ఆవు అందరి కంట్లో ప్రతిరోజూ మెదులుతూ ఇంట్లో మనిషిలాగా కలిసిపోయిన ఉన్నట్లుండి అనారోగ్యం బారిన పడి చనిపోవడం ఆ గ్రామాన్ని కన్నీటి సంద్రంలో ముంచింది.ఆవు లేదన్న వార్త ఆ గ్రామ ప్రజలు జీర్ణించుకోలేకపోయారు.ఇంట్లో మనిషికి చేసినట్లుగా డబ్బులతో గ్రామంలో ఊరేగించుకుంటూ అంతిమయాత్ర చేసి అంత్య క్రియలు గ్రామస్తులు నిర్వహించారు..



## ట్రాఫిక్ జామ్‌తో నరకయాతన..

- **ప్రజల ఆవేదన డీసీపీకి వినిపించిన ఆంజనేయులు సాగర్**



శేరిలింగంపల్లి అక్షరం న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 20: అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని సిద్ధిక్ నగర్ కాలనీ అమ్మవారి టెంపుల్ సమీపంలో తీవ్రంగా నెలకొన్న ట్రాఫిక్ సమస్యపై అంజయ్య నగర్ డివిజన్ సీనియర్ నాయకులు ఆంజనేయులు సాగర్ సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ రాజన్ రతన్ కుమార్ ని (ఐపీఎస్) అసిస్టెంట్ డీసీపీ హనుమంత్ రావు ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సమస్యను వివరిస్తూ, సిద్ధికి నగర్ అమ్మవారి టెంపుల్ వద్ద రహదారి చాలా ఇరుకుగా ఉండటంతో ప్రతిరోజూ ఐటి ఉద్యోగులు, ఇతర ఉద్యోగులు అదే మార్గం ద్వారా హైటెక్ సిటీకి వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. ఈ కారణంగా ట్రాఫిక్ తీవ్రంగా పెరిగి, ప్రజలు రోజూ సుమారు 20 నిమిషాల వరకు రోడ్డుపై నిలిచిపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. అత్యవసర సేవల వాహనాలు, ముఖ్యంగా అంబులెన్స్‌లు కూడా ఈ ట్రాఫిక్‌లో ఇరుక్కుపోవడం వల్ల ప్రాణాపాయం కలిగే పరిస్థితులు నెలకొంటున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఒక వైపు భారీ వాహనాలు, మరో వైపు ఉద్యోగుల రాకపోకలతో రహదారి పూర్తిగా నిలిచిపోతూ ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది.

ఈ సమస్యకు పరిష్కారంగా, ఉదయం 8:30 నుండి 11:30 వరకు మరియు సాయంత్రం 6:30 నుండి 9:30 వరకు ప్రత్యేకంగా ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను నియమించాలని ఆయన డీసీపీ ని కోరారు. ఈ వినతిపై ట్రాఫిక్ డీసీపీ సానుకూలంగా స్పందిస్తూ, సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిద్ధిక్ నగర్ జనరల్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ దిలీప్, నాయకులు రాము, పి. లక్ష్మయ్య సాగర్, మైత్రీ శేఖర్, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నల్లగండ్ల డివిజన్లో జోరందుకున్న బిఆర్ఎస్

- **డోర్ టు డోర్ కార్యక్రమంలో రాగం హరి శంకర్ యాదవ్**



శేరిలింగంపల్లి అక్షరం న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 20:

నల్లగండ్ల డివిజన్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో జోరందుకున్న ఇంటింటి ప్రచారం. నల్లగండ్ల డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి కేశవ్ నగర్‌లో నిర్వహించిన డోర్ టు డోర్ కార్యక్రమంలో, నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాగం హరి శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రాంతీయ సమస్యలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆ ప్రాంతంలో విద్యుత్ స్తంభాలు (కరెంట్ పోల్స్) లేకపోవడం ఒక ప్రధాన సమస్యగా గుర్తించబడింది. ఈ కారణంగా రాత్రి వేళల్లో వీధుల్లో సరైన వెలుతురు లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటూ, మహిళలు, వృద్ధులు, చిన్నారులు భద్రతాపరమైన సమస్యలను ఎదుర్కొంటున్నట్లు నివాసితులు వివరించారు. ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని కోరుతూ జీహెచ్ఎంసీ ప్రజావాణి కార్యక్రమానికి హాజరై డిప్యూటీ కమిషనర్ మరియు డివిజనల్ ఇంజినీర్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సమస్య తీవ్రతను వివరంగా తెలియజేసి, సంబంధిత అధికారుల ద్వారా తక్షణమే చర్యలు తీసుకుని అవసరమైన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రత దృష్ట్యా ఈ సమస్యను ప్రాధాన్యంగా తీసుకోవాలని,దీనిపై అధికారులు సానుకూలంగా స్పందించి, సంబంధిత విభాగంతో చర్చించి సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అలాగే అవసరమైన సాంకేతిక పరిశీలనలు నిర్వహించి తగిన విధంగా విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్గుపల్లి పరమేష్, రవి కుమార్, అరుణ్, సైనాథ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఉమ్మడి కరీంనగర్ జిల్లా చెస్ క్రీడాకారుల ఎంపిక పోటీలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఈ నెల 22న బుధవారం పెద్దపల్లి జిల్లా చదరంగ సమాఖ్య అద్వర్యంలో అండర్-7, అండర్-11 ఉమ్మడి కరీంనగర్ జిల్లా చెస్ క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా చదరంగ సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శి గడ్డాల శ్రీనివాస్, బజ్జూర్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో అండర్-7 విభాగంలో పాల్గొనదలచిన క్రీడాకారులు జనవరి 1, 2019న గాని, ఆ తర్వాత గానీ జన్మించి ఉండాలని, అండర్-11 విభాగంలో పాల్గొనే క్రీడాకారులు జనవరి 1, 2015న గానీ, ఆ తర్వాత గానీ జన్మించి ఉండాలన్నారు. అట్టి క్రీడాకారులు ఈ నెల 22న బుదవారం ఉదయం 9 గం.లకు అమర్ చంద్ కళ్యాణ మండపం, రిక్రియేషన్ క్లబ్, పెద్దపల్లిలో తమ పేర్లను సకాలంలో నమోదు చేసుకోవాలని కోరారు. అండర్-7లో నలుగురు అమ్మాయిలు, నలుగురు అబ్బాయిలు, అండర్-11లో నలుగురు అమ్మాయిలు, నలుగురు అబ్బాయిలను ఎంపిక చేసి హైదరాబాద్ లో జరిగే స్టేట్ మీట్ కు పంపడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ పోటీలలో పాల్గొనే వారు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన వారై ఉండాలని తెలిపారు. క్రీడాకారులు చెస్ బోర్డులు, పావులు వెంట తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేసారు. మరిన్ని వివరాలకు జి.శ్రీనివాస్, సెల్: 9515342207, బజ్జూరి ప్రసాద్, సెల్: 8897536218, సూరజ్ సింగ్, సెల్: 8096659481లో సంప్రదించాలని సూచించారు.

# టిడిపి కార్యాలయంలో చంద్రబాబు జన్మదిన వేడుకలు

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్థానిక గాంధీ నగర్‌లోని తెలుగుదేశం పార్టీ

కార్యాలయంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం బస్టాండ్ సమీపంలోని భూదేవి సహిత గోదా వెంకటేశ్వర స్వామి





ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.సంగేపు రాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కోటగిరి పాపయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ వేడుకల్లో టిఎన్ఎస్ఎఫ్ పెద్దపల్లి పార్లమెంటరీ విద్యార్థి విభాగ నాయకుడు ఎండి వాజిద్, పాలకుర్తి మండల పార్టీ అధ్యక్షుడు గుండా బోయిన ఓదెలు యాదవ్, టిఎన్‌టీయూసీ నాయకులు చిటికెల రాజలింగం, చెవ్వ మల్లయ్య, కల్లేపల్లి అంజయ్య, పాత నర్సింగ్, సీనియర్ నాయకులు ఇరికిల్ల కనకయ్య, ఎండి ఆజాద్, వడ్డేపల్లి నారాయణ తదితరులు పాల్గొన్నారు.


## రేపు ఉమ్మడి కరీంనగర్ జిల్లా చెస్ క్రీడాకారుల ఎంపిక పోటీలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఈ నెల 22న బుధవారం పెద్దపల్లి జిల్లా చదరంగ సమాఖ్య అద్వర్యంలో అండర్-7, అండర్-11 ఉమ్మడి కరీంనగర్ జిల్లా చెస్ క్రీడాకారుల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా చదరంగ సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శి గడ్డాల శ్రీనివాస్, బజ్జూర్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో అండర్-7 విభాగంలో పాల్గొనదలచిన క్రీడాకారులు జనవరి 1, 2019న గాని, ఆ తర్వాత గానీ జన్మించి ఉండాలని, అండర్-11 విభాగంలో పాల్గొనే క్రీడాకారులు జనవరి 1, 2015న గానీ, ఆ తర్వాత గానీ జన్మించి ఉండాలన్నారు. అట్టి క్రీడాకారులు ఈ నెల 22న బుదవారం ఉదయం 9 గం.లకు అమర్ చంద్ కళ్యాణ మండపం, రిక్రియేషన్ క్లబ్, పెద్దపల్లిలో తమ పేర్లను సకాలంలో నమోదు చేసుకోవాలని కోరారు. అండర్-7లో నలుగురు అమ్మాయిలు, నలుగురు అబ్బాయిలు, అండర్-11లో నలుగురు అమ్మాయిలు, నలుగురు అబ్బాయిలను ఎంపిక చేసి హైదరాబాద్ లో జరిగే స్టేట్ మీట్ కు పంపడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ పోటీలలో పాల్గొనే వారు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన వారై ఉండాలని తెలిపారు. క్రీడాకారులు చెస్ బోర్డులు, పావులు వెంట తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేసారు. మరిన్ని వివరాలకు జి.శ్రీనివాస్, సెల్: 9515342207, బజ్జూరి ప్రసాద్, సెల్: 8897536218, సూరజ్ సింగ్, సెల్: 8096659481లో సంప్రదించాలని సూచించారు.








## ఎ జన్మదినాన నేత్రదానానికి ముందుకు..!

- **స్ఫూర్తిగా నిలిచిన కోటక్ మహీంద్ర బ్యాంకు టీమ్ లీడర్ బొజ్జ అరుణ్ కుమార్**



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్


జన్మదినాన్ని పురస్కరించుకొని నేత్రదానానికి అంగీకారం తెలుపుతూ ఆదర్శంగా నిలిచారు కరీంనగర్‌కు చెందిన కోటక్ మహీంద్ర బ్యాంకు టీమ్ లీడర్ బొజ్జ అరుణ్ కుమార్. సోమవారం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన నేత్రదానానికి సంబంధించిన పత్రాలపై సంతకం చేసి పట్టణ కో-కన్వీనర్ ఎస్. రాజకనకయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు ఐడీ కార్డు, అభినందన సర్టిఫికెట్‌ను అందించారు.జన్మదినాన ఈ విధంగా నేత్రదానానికి ముందుకు రావడం ద్వారా తోటి ఉద్యోగులకు, యువతకు అరుణ్ కుమార్ ఆదర్శంగా నిలిచారని సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సలహాదారులు తాడూరి కరుణాకర్, పట్టణ కన్వీనర్ యన్. కనకయ్య, కో-కన్వీనర్ ఎస్. రాజకనకయ్య, ఎస్. ప్రభాకర్, టి. వాసు, బి. శంకర్ గౌడ్, బి. కిషన్, మధుసూదనాచారి తదితరులు పాల్గొన్నారు.అలాగే మిత్రులు గంట రాకేష్, చందా ప్రదీప్, జె. విక్కి, శీలారపు హరీష్, జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, కార్యదర్శి డా. భీష్మాచారి, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు రమేష్, ప్రచార కార్యదర్శి వాసు, ఎల్. చంద్రమౌళి తదితరులు అరుణ్ కుమార్‌ను అభినందించారు.

## లింగాపూర్ మోడల్ స్కూల్ హాస్టల్ ను సందర్శించిన 29వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని రవి, ఆర్టీవో రంగారావు



జ్యోతి నగర్ ఎన్టిపిసి. ఏప్రిల్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్థానిక 29 డివిజన్లోని లింగాపూర్ మోడల్ స్కూల్ హాస్టల్ లో సానిటేషన్ కార్యక్రమంతో పాటు పెద్దపల్లి ఆర్టీవో రామారావు 29వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని హాస్టల్ తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో హాస్టల్లోని వసతులను కిచెన్ మెయింటెనెన్స్ బియ్యం కూరగాయలు వంటగదులను మరియు బాత్రూమ్ లను హాస్టల్ గదుల పరిశుభ్రత ను పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని కార్పొరేటర్ తెలిపారుఇంకా ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ కృష్ణవేణి తో పాటు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సదానందం హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.



## 27 నుంచి ఆర్.జి--1 ఏరియాలో ఉచిత వేసవి శిక్షణ శిబిరం

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 20 పెద్ద పల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ఆర్.జి--1 ఏరియాలో సింగరేణి ఉద్యోగులు, మాజీ ఉద్యోగులు మరియు పరిసర ప్రాంతాల పిల్లల కోసం ఉచిత వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు అధికార ప్రతినిధి యం. రవీందర్ రెడ్డి తెలిపారు.కార్మికుల క్రీడలు మరియు ఆటల సంఘం ఆధ్వర్యంలో ఈ శిబిరం స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో ఏప్రిల్ 27, 2026 నుంచి మే 21, 2026 వరకు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ శిక్షణ శిబిరంలో అనుభవజ్ఞులైన శిక్షకుల ద్వారా నెల రోజుల పాటు ఫుట్‌బాల్, వాలీబాల్, అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్, ఈత, బాక్సింగ్, కరాటే వంటి వివిధ క్రీడల్లో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.శిక్షణ ఇవ్వడానికి ఆసక్తి గల శిక్షకులు జనరల్ మేనేజర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని, అలాగే శిక్షణ పొందేందుకు ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో క్రీడా నైపుణ్యాలు పెంపొందడంతో పాటు శారీరక దృఢత్వం మరియు క్రమశిక్షణ అలవడుతాయని అధికార ప్రతినిధి యం. రవీందర్ రెడ్డి తెలిపారు.

## చెరువు కట్టపైనే వివో భవనం...

- గ్రామంలో ఉద్రిక్తత!



మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ ఏప్రిల్ 21


(అక్షరం న్యూస్ ) మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం రెన్యా తండాలో వివాదాస్పద నిర్మాణం.

?ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చెరువు కట్టను ఆనుకుని 'వివో' (ఎమా) భవన నిర్మాణం.

అధికారుల తీరుపై భగ్గుమంటున్న గ్రామస్తులు.

ప్రభుత్వ నిబంధనలకు పాతర వేస్తూ చేపట్టిన నిర్మాణాలు ఇప్పుడు తీవ్ర వివాదానికి దారితీస్తున్నాయి. మండలంలోని రెన్యా తండా గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న 'వివో' (ఎమా) భవన నిర్మాణం స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది.సాధారణంగా చెరువులు, కుంటల సమీపంలో ఎటువంటి శాశ్వత నిర్మాణాలు చేపట్టకూడదనేది ప్రభుత్వ నిబంధన. అయితే, అధికారులు ఈ నిబంధనలను తుంగలో తొక్కి, ఏకంగా చెరువు కట్టను ఆనుకునే ఈ భవనాన్ని నిర్మిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీనివల్ల భవిష్యత్తులో చెరువుకు ముప్పు వాటిల్లడమే కాకుండా, కట్ట బలహీనపడే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు కనీస జాగ్రత్తలు తీసుకోకుండా నిర్మాణాన్ని ఎలా కొనసాగిస్తారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై స్థానిక తహసీల్దార్‌కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. చట్టాన్ని అతిక్రమించి నిర్మిస్తున్న ఈ భవన నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.?అధికార యంత్రాంగం ఇప్పటికైనా స్పందించి, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి తగిన నిర్ణయం తీసుకుంటుందా లేదా అనేది వేచి చూడా

## సింగరేణి స్థలాల్లో అక్రమ కట్టడాల కూల్చివేత



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సింగరేణి స్థలంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతసింగరేణి సంస్థకు చెందిన స్థలములో జరుగుతున్న అక్రమ కట్టడాలపై యాజమాన్యం కఠిన చర్యలు చేపట్టింది. సింగరేణి ఏవిక్షన్ డెమోలేషన్ కమిటీ ఆధ్వర్యంలో తేదీ 18-04-2026 శనివారం రోజున మిలీనియం క్వార్టర్ కు వెళ్లే దారిలో ఉన్న ఫరూఖ్ కార్ వాషింగ్ సెంటర్ వద్ద సింగరేణి స్థలములో నిర్మించిన కొత్త అక్రమ నిర్మాణాన్ని, ఎస్టేట్స్ డిపార్ట్మెంట్ వారు సెక్యూరిటీ డిపార్ట్ మెంట్ సహాయంతో అక్రమ నిర్మాణాన్ని కూల్చి వేశారు. ముఖ్యంగా విలువైన సింగరేణి భూములను అక్రమంగా ఆక్రమించి నిర్మించే కట్టడాలను ఎస్టేట్స్, సెక్యూరిటీ విభాగాలు సంయుక్తంగా అడ్డుకుంటున్నాయి."సింగరేణి సంస్థకు చెందిన భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టాలన్నా ముందస్తు అనుమతులు తప్పనిసరి. అనుమతి లేని అక్రమ కట్టడాలను ఎప్పటికప్పుడు గుర్తించి నిర్దాక్షిణ్యంగా తొలగిస్తాం. ఆక్రమణదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడానికి వెనకాడబోం." అని అధికారులు తెలిపారు.

## జగిత్యాలకు జైత్ర యాత్రకు బయలుదేరిన వ్యాళ్ల హరీష్ రెడ్డి బలగం...

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 20 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

: జగిత్యాల జైత్ర యాత్రకు పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి బలగం పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. గోదావరిఖని పట్టణ చౌరస్తా వద్ద గులాబీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సమీకరించారు. అనంతరం పార్టీ నినాదాలతో హోరెత్తించారు. జైత్ర యాత్రకు బయలుదేరే వాహనాల శ్రేణిని పార్టీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ... జగిత్యాల లో జరిగే కేసిఆర్ ప్రజా ఆశీర్వాద సభకు వేలాదిమందిగా రామగుండం నుంచి తరలి వెళు _న్నామని అన్నారు. అయితే ఈ సభ ద్వారా గులాబీ బాస్ రాష్ట్ర ప్రజలకు భరోసా ఇవ్వనున్నారని ఆయన పేర్కొన్నారు. గులాబీ పార్టీ నాయకులు, కార్యకర్తలు అలాగే వి.హెచ్.ఆర్ ఫౌండేషన్ సభ్యులు వేలాది మందిగా ప్రత్యేక వాహనాల ద్వారా సభకు వెళు _న్నామన్నారు. 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో తనదైన ముద్ర వేసుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో తనకు సముచిత న్యాయం జరగకపోవడంతో కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రస్తుత ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలు, రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాడని పేర్కొన్నారు. దీంతో ప్రజలు విసిగి వేసారి పోతున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో సీఎం కేసీఆర్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. తద్వారా రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, సింగరేణిలో ఉపాధి అవకాశాలు వస్తాయని ఆశ పడుతున్నారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అరాచక పాలనకు ప్రజలు చరమగీతం పాడే సమయం వచ్చిందన్నారు. భవిష్యత్తు కార్యాచరణ పై కేసీఆర్ గులాబీ నేతలను కార్యోన్ముకులను చేస్తారన్నారని అన్నారు. ఇక రేవంత్ రెడ్డిని ప్రజలు గద్దె దింపే సమయం వచ్చిందని, భవిష్యత్తులో రాష్ట్రాన్ని పరిపాలించేది కేసీఆర్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహిద్ పాషా, కో ఆప్షన్ మెంబర్ తస్లీమా భాను, పోలాడి శ్రీనివాస రావు మాజీ కార్పొరేటర్లు




పాలితం రవి నాయక్, దాతు శ్రీనివాస్, బొబ్బిలి సతీష్, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, నడిపెల్లి సాయి, టీబీజీకేఎస్ నాయకులు రోడ్డ సంపత్, రాజ్ కుమార్, సురేందర్ ఉద్యమకారిణి పర్ష స్వాతి, పద్మ, మేకల రామస్వామి, బోట్ల పోషం, చొప్పరి శ్రీనివాస్, ఎర్రవెల్లి శ్రీనివాసరావు, సార్ల ఉదయ్, బొడ్డుపల్లి రాజు, ఎండీ ఆతరుద్దిన్, ప్రేమ్ కుమార్, రమేష్, నరేష్, కొండా సురేష్, పోయిల రవి, అనిల్, యుగంధర్ తదితరులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్ళారు.

## పుట్టిన రోజున వెల్లివిరిసిన మానవత

- చంద్రపాల్ దంపతుల ఆదర్శం
- నిరుపేద కుటుంబానికి నిత్యావసరాల అందజేత

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఏప్రిల్ 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్థానిక చంద్రశేఖర్ నగర్ కు చెందిన పోతుల నీనా మార్గరెట్ పుట్టినరోజును పురస్కరించుకొని భర్త, సింగరేణి విశ్రాంత ఉద్యోగి, ఓసి-1 ఈపీ ఆపరేటర్, కళాకారుడు, క్రీడాకారుడు చంద్రపాల్, కుటుంబ సభ్యులు జ్యోతి గాంధీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక గంగానగర్ లోని లారీ డ్రైవర్ మమతగిరి సతీష్ కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు, స్వీట్లు సోమవారం అందజేశారు. లారీ డ్రైవర్ సతీష్ గత ఐదు సంవత్సరాల క్రితం ఒక ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, ఇంటికే పరిమితమయ్యాడు. కుటుంబ పోషణ భారంగా మారిన ఆ కుటుంబం గురించి తెలిసిన చంద్రపాల్.. తన సతీమణి నీనా మార్గరెట్ పుట్టినరోజు పురస్కరించుకొని కుటుంబ సభ్యులతో కలిసి సతీష్ ఇంటికి వెళ్లి 25కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పుట్టినరోజున బంధుమిత్రులు, కుటుంబ సభ్యుల మధ్య పుట్టినరోజు వేడుకలు ఆర్భాటం గా చేసుకోవడంకన్నా, నిరుపేద కుటుంబానికి ఆపన్న హస్తం అందించాలనే ఆలోచన ం ా వ డ ు ం అభినందనీయమన్నారు.



ఇది స్ఫూర్తిగా తీసుకొని మరింతమంది తమ పుట్టినరోజు, వివాహ దినోత్సవం సందర్భంగా సమాజంలో సాయం కోసం ఎదురుచూస్తున్న వారిని ఇతోధికంగా ఆదుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ముత్తారం మండలం సీతంపేట సర్పంచ్ గా ఎన్నికైన గంగానగర్ వాసి ఇండ్ల కృష్ణవేణిని ఆత్మీయంగా సత్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో నీనా మార్గరెట్ తో పాటు చంద్రపాల్ కుటుంబ సభ్యులు జాన్ ఈవెన్, శాంతి నిరీక్షణ, ఫౌండేషన్ నిర్వాహకులు, సీనియర్ జర్నలిస్ట్ దయానంద్ గాంధీ, మేజిక్ రాజా, హరి, అంజన్న, బోడకుంట వెంకట్రాజం, వెంకటలక్ష్మి, తిరుపతి, సిద్ధూ, సతీష్ భార్య ఉమ తదితరులున్నారు.

## పారిశుధ్యం ప్రాధాన్యంతో డెంగ్యూ, మలేరియా వ్యాధులకు అడ్డుకట్ట...

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ
- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా డెంగ్యూ, మలేరియా వ్యాధుల నియంత్రణపై ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత మండల ప్రత్యేక అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 (అక్షరం న్యూస్)

పారిశుధ్యం ప్రాధాన్యంతో డెంగ్యూ, మలేరియా వ్యాధులకు ముందస్తుగా అడ్డుకట్ట వేయవచ్చని అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ అదనపు కలెక్టర్ పి.






శ్రీనివాస్ రెడ్డి తో కలిసి లిప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా డెంగ్యూ,మలేరియా వ్యాధుల నియంత్రణపై ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత మండల ప్రత్యేక అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జిల్లాలో వెక్టర్ బార్న్ ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. జిల్లా అధికారులు ఫీల్డ్ సందర్శనలు నిర్వహించే సమయంలో ఎక్కడైనా పారిశుధ్యం మెరుగుపరచాల్సిన అవసరం ఉంటే వెంటనే సంబంధిత పంచాయతీ లేదా మున్సిపాలిటీ దృష్టికి తీసుకువెళ్లి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.దోమలు నీటిలో పెరుగుతాయని, ఎక్కడా నీటి నిల్వలు ఉండకూడదని, తాగునీటి లీకేజీలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న పొదలను తొలగించి దోమల పెరుగుదలకు అవకాశం ఇవ్వకూడదన్నారుప్రజల్లో పారిశుధ్యంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టి వెక్టర్ వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలని, మలేరియా, డెంగ్యూ కేసులను వెంటనే గుర్తించి చికిత్స అందించాలనిసూచించారు. ప్రతి గ్రామంలో మే నెలలోనే ఆయిల్ బాల్స్ సరిపడా నిల్వ ఉంచాలని, మండల స్పెషల్ అధికారులు తమ పర్యటనల్లో వాటి నిల్వలను తనిఖీ చేయాలని ఆదేశించారు. పి.హెచ్.సీ స్థాయిలో అవసరమైన టెస్ట్ కిట్లు, మందులు సిద్ధంగా ఉంచాలని, దీనికి డీఎంహెచ్ఓ బాధ్యత వహించాలని పేర్కొన్నారు.ప్రైవేట్ ఆసుపత్రుల్లో నమోదయ్యే డెంగ్యూ కేసులను తప్పనిసరిగా నోటిఫై చేయాలని, ఆ ప్రాంతాల్లో తక్షణ పారిశుధ్య చర్యలు, టెస్టింగ్ నిర్వహించాలని సూచించారు. జిల్లాలో జరుగుతున్న నిర్మాణ పనులు, ప్రాజెక్ట్ ప్రాంతాలను పరిశీలించి దోమల పెరుగుదలకు అనుకూలమైన ప్రదేశాలను గుర్తించి ఆయిల్ బాల్స్ వినియోగించాలనీ సూచించారు.గత చరిత్ర ఆధారంగా గుర్తించిన హాట్ స్పాట్ ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, హాస్టళ్లలో ప్రత్యేక శుభ్రత చర్యలు చేపట్టి పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూలి ధాన్యం కొనుగోళు ప్రారంభమవుతున్న నేపథ్యంలో మిల్లర్లు తప్పనిసరిగా నాణ్యమైన ధాన్యాన్ని స్వీకరించే విధంగా చూడాలని, కొనుగోళ్లలో ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకొని రావాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్ఓ పద్మశ్రీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డిపిఓ రాంబాబు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## దేవరుప్పుల ఎంఈవోపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), ఏప్రిల్ 20: విధి నిర్వహణలో ఉన్న దేవరుప్పుల మండల విద్యాశాఖాధికారి జి.కళావతిపై అమానుషంగా దాడికి పాల్పడిన బాలయేసు ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ జేసురాజుపై చట్టపరంగా చర్యలు తీస కోవాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం ఆవరణలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయక లతో పాటు ఉపాధ్యాయులు సోమవారం దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ మం డల ప్రధాన కార్యదర్శి మానుక రాములు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు చెందిన కొందరు నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఆదివారంతో పాటు ఇతర ప్రభుత్వ సెలవు దినాలలో సైతం తరగతులు నిర్వహిస్తున్నారని అం దోళన వ్యక్తం చేశారు. టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు బాల్నే నాగభూషణం మాట్లాడుతూ సెలవు దినాలలో సైతం పాఠశాల తరగతులు నిర్వహిస్తున్నారని ప్రజల నుండి ఫిర్యాదులు రావడంతోనే వాటి నిర్ధారణ కోసం దేవరుప్పుల బాలయేసు ఉన్నత పాఠశాలకు వెళ్లిన ఎంఈవో కళావతిపై పాఠశాల కరస్పాండెంట్ జేసురాజ్ ఆధ్వర్యంలో యాజమాన్యం దాడికి పాల్పడడాన్ని

తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయు టీఎస్ నాయకుడు అంకం రవిందర్, యుటీఎఫ్ టీఎస్ మండల అధ్యక్షుడు యాదవ రెడ్డి, డిటీఎఫ్ మండల అధ్యక్షుడు ఎన్. దూడయ్య, లచ్చిరాం, పవన్ కుమార్, పరిపూర్ణ చారి తదితరులు పాల్గొన్నారు.ల

## సోషల్ మీడియాలో వచ్చిన వదంతులను నమ్మవద్దు

- బాధిత తండ్రి కామెర ఆనంద్ ఆవేదన.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ ఏప్రిల్ 20/ అక్షరం న్యూస్ -:

సోషల్ మీడియా గ్రూపులో వచ్చిన వదంతులను నమ్మవద్దని నా బిడ్డ పై నేను ఎలాంటి దాడి చేయలేదని బాధితుడు కామెరా ఆనంద్ వాపోయాడు. సోమవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన బిడ్డ రేయాన్షిక రెండో తరగతి చదువుతుందని హిందీ సరిగా నేర్చుకోవడం లేదని బెదిరించేందుకే ప్రాణహిత కాలనీ అటవీ ప్రాంతానికి తీసుకెళ్లాలని చదువుకోకపోతే ఇక్కడే వదిలేసి పోతానని అప్పుడు నిన్ను పులులు, సింహాలు నక్కలు పందులు వచ్చి చంపి తింటాయని బెదిరించానే తప్ప ఎలాంటి అఘాత్యానికి దాడికి పాల్పడలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఎవరో అపరిచిత వ్యక్తి చాటుగా వీడియో తీసి అమ్మాయిని చిత్రహింసలు పెట్టాడని మన సమాజం సోషల్ గ్రూప్ అడ్మిన్ పార్వతి రాజేష్ కుమార్ కు పంపిస్తే ఆయన తన సోషల్ మీడియా మన సమాజం గ్రూప్ లో ప్రచారం చేయడం వలన ప్రెస్, సోషల్ మీడియా, వివిధ ఛానల్స్ లో ప్రచారం కావడంతో నన్ను అందరూ ప్రశ్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాకుటుంబంలో ఏర్పడిన మస్పర్ధల వల్ల నా భార్య నన్ను వీడి మూడు నెలలు అవుతుందని ఇప్పుడు ఈసంఘటన అనంతరం కాపురానికి రానని అంటుందని దీనికి పూర్తి బాధ్యత మన సమాజం అడ్మిన్ పార్వతి రాజేష్ కుమార్ బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. మన సమాజం గ్రూపులో వచ్చిన కథనాలను చూసి స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ పిలిపించి నన్ను నా కూతుర్ని ప్రశ్నించి లెటర్ రాయించుకుని పంపించడం జరిగిందని అలాగే చైల్డ్ డిపార్ట్మెంట్ కూడా ఆసుపత్రికి తీసుకెళ్లి పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. తన తప్పు ఏదీ లేదని తెలుసుకొని వారు నా పాపను నాకు అప్పగించడం జరిగిందన్నారు. అయినా రెండో రోజు కూడా సైకో తండ్రి అంటూ మరోసారి మన సమాజం గ్రూప్ లో ప్రచారం చేస్తున్నాడని ఆయన ఏ ఆశించి చేస్తున్నాడో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజలు వాస్తవాలను గమనించాలని నేను ఏ తప్పు చేయలేదని ఆయన వివరించారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం

- టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు
- మిల్లు కృష్ణ, భవాని మరియు మనుమరాలు సోనీభవాని జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభించిన నాగాసీతారాములు




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 (అక్షరం న్యూస్)

పాల్వంచ : మిల్లు కృష్ణ, భవాని మరియ మనుమరాలు నరిగే సోని భవాని జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు ప్రారంభించారు. నరిగే సరోజినీ దేవి, మిల్లు కృష్ణ మంచి మనసుతో అలోచించి అందిస్తున్న ఈ చల్లటి మంచినీటి సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేవలం పాల్వంచ పట్టణం నుండే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుండి శాస్త్రిరోడ్ కు వచ్చే వారి కోసం చలివేంద్రంను ఏర్పాటు చేసి వారి దాహార్తిని తీర్చడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ కార్పొరేటర్ దంతే బోయిన నరేష్, నరిగే శ్రీను - సుజాత,నరిగే రమేష్ నరిగే రవీందర్ ,కేశవాపురం ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణ,తీరుమల రమేష్ ,కొప్పరపు లక్ష్మణ్,చీకటి బాబురావు,బృందావనం రెస్టారెంట్ జిల్లు ,ముజేందర్ దీపు,నరిగే అవినాష్ ,ఓబీసీ పట్టణం అధ్యక్షులు జయప్రకాష్ ,ఓబీసీ ఉపాధ్యక్షులు బొబ్బాల.వెంకటేశ్వరరావు, సాయిచందు,మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి...

- అదనపు కలెక్టర్‌లు
- ప్రజావాణిలో ప్రజల అర్జీలు
- స్వీకరించిన అదనపు కలెక్టర్లు.

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 (అక్షరం న్యూస్)

ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించా లని అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి.శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి.శ్రీజ పి. శ్రీనివాస్ రెడ్డి ప్రజల అర్జీలను స్వీకరించారు.చింతకాని మండలం లచ్చగూడెం గ్రామానికి చెందిన రాయల గోవింద రావు పీఎం ఉపాధి కల్పన పథకం క్రింద ఈడిపి ట్రైనింగ్ అందుబాటులో లేకపోవడం ఆన్లైన్ పోర్టల్ లోపల లోన్ ప్రాసెస్ ఆలస్యం అవుతున్న విషయం గురించి ఫిర్యాదు అందించగా కే.వి.ఐ.బి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కొణిజెర్ల మండలం చిన్న గోపతీ గ్రామానికి చెందిన జి. ప్రసాద్ రావు తనకు సర్వే నెంబర్ 131 లో 39 గుంటల భూమి ఉందని, 19.5 గుంటల భూమి పట్టా పాస్ పుస్తకం ఉందని, మిగిలిన 19.5 గుంటల భూమి పట్టా పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం అర్బన్ మండలం అల్లిపురం గ్రామానికి చెందిన ఎస్కే హుస్సేన్ తనకు 4 సంవత్సరాల క్రితం పక్షవాతం వచ్చిందని , తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డిఆర్డిఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారుప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.









# పనులు నాణ్యతతో నిర్ణీత కాలంలో పూర్తి చేయాలి ....

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- ఖమ్మం 44వ డివిజన్ లో 1.5 కోట్లతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 (అక్షరం న్యూస్)

నగర అభివృద్ధి పనులు నాణ్యతతో, నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 44వ డివిజన్‌లో కోటి 50 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ 44వ డివిజన్ లో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజలకు దీర్ఘకాల ప్రయోజనం చేకూరేలా నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనులు నిర్ణీత కాలంలో పూర్తయ్యేలా కాంట్రాక్టర్లు కట్టుబడి ఉండాలని తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు పనులను పర్యవేక్షిస్తూ నాణ్యత కాపాడాలని సూచించారు. ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో అభివృద్ధి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పూనుకొల్లు నీరజ, కమీషనర్ అభిషేక్ అగస్త్య, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అసిస్టెంట్ కమీషనర్ అనిల్ కుమార్, ఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.






# రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులకు మాత్రమే అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలి.

- జర్నలిజంతో సంబంధం లేని వారిని అనర్హులుగా గుర్తించాలి.
- జర్నలిస్ట్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు వెన్నంపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వోడ్నాల తిరుపతి.

పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ ఏప్రిల్ 20/ అక్షరం న్యూస్ -:

రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులకు మాత్రమే అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని జర్నలిస్ట్ సంక్షేమ సంఘం(జె ఎస్ ఎస్ రిజిస్టర్ నెంబర్ 914/2015) పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వెన్నంపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వోడ్నాల తిరుపతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వర్కింగ్ జర్నలిస్టులకు జారీ చేసే అక్రెడిటేషన్ కార్డుల విషయంలో కలెక్టర్, డిపిఆర్ఓ, కమిటీ సభ్యులు ప్రభుత్వ నిబంధనల మేరకు తప్పనిసరిగా ఫీల్డ్ మీద పనిచేసే వాళ్ళని మాత్రమే గుర్తించి కార్డులు జారీ చేస్తే మంచిదని అభిప్రాయపడ్డారు. సర్క్యులేషన్ ప్రాతిపదికన కార్డులను రాష్ట్ర, జిల్లా స్థాయిలో జారీ చేస్తారని పేర్కొన్నారని, జర్నలిస్టులెవరికీ అన్యాయం జరగకుండా చూడాలని అన్నారు. జిల్లా అక్రిడేషన్ కమిటీలో జెఎస్ఎస్ చేర్చాలని అన్నారు. జర్నలిజం వృత్తితో సంబంధం లేని వారికి అక్రెడిటేషన్లు జారీ కాకుండా యూనియన్ బాధ్యులు జాగ్రత్త వహించాలని సూచించారు. నకిలీ జర్నలిస్టులకు కార్డులు అందకుండా అడ్డుకోవాలని అన్నారు. జర్నలిస్టులు ఉన్నత వర్గాలు కాదని, అర్హులైన జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు అందే విధంగా పాటుపడాలనేదే తమ సంఘం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రాష్ట్రంలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు వచ్చే విధంగా జె ఎస్ ఎస్ కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే జర్నలిస్టులకు కూడా వైద్య సదుపాయాన్ని కల్పించాలని, ఇళ్ల స్థలాలు కేటాయించాలనీ, విద్యా సంస్థలలో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించాలని, ఆర్టీసీ, రైల్వేలో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు.





# శ్రీ బొంబు గోండేశ్వర స్వామి విగ్రహ ప్రతి ష్ఠాపన మహోత్సవ కార్యక్రమం

**•ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే: డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**



సంగారెడ్డి జిల్లా /మనూర్ /ఏప్రిల్ 20/అక్షరం న్యూస్ :మనూర్ మండల పరిధిలో ని బాదల్ గావ్ గ్రామంలో సోమవారం శ్రీ బొంబు గోండేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాప న మహోత్సవం అత్యంత వైభవంగా జరి గింది.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో నారా యణఖేడ్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొని, స్వామివారిని దర్శించుకుని ప్ర త్యేక పూజలు నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూగ్రామాల్లో ఇ లాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిం చడం వల్ల ప్రజల మధ్య ఐక్యత, సోదరభా వం పెంపొందుతాయని అన్నారుఈ కార్య క్రమంలోఎమ్మెల్యేతోపాటుదిగంబర్ రెడ్డి న ర్సింలు,సర్పంచ్, సిద్ధరెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, విజయ్ కు మార్,ప్రభు గోండ,కాశీనాథ్ మల్లిఖార్జున్ కురుమ సోదరులు పాల్గొన్నారు

# మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్య

**•మైనారిటీ గురుకులాలతోనే సాధ్యం**

**• న్యాయవాది: మొహీద్ పటేల్**



సంగారెడ్డి జిల్లా /నారాయణఖేడ్ /ఏప్రిల్20 /అక్షరంన్యూస్: మైనారిటీ వి ద్యార్థులకు తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షి యల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ (టీజీ ఎంఆర్ఈఐఎస్)లోనే, నాణ్యమైన విద్య లభిస్తుందనినారాయణఖేడ్ ఎంఐఎం అ ధ్యక్షుడున్యాయవాదిమొహీద్ పటేల్ అ న్నారు.సోమవారం నారాయణఖేడ్‌లోని టీ జీఎంఆర్ఈఐఎస్ బాలుర పాఠశాలలో ప్రి న్సిపల్ ఉపాధ్యాయులతో కలిసి ఆయన టీజీఎంఆర్ఈఐఎస్ క్యాలెండర్‌ను ఆవి ష్కరించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ విద్య అభివృద్ధికి, సమాజ పురోగతికి కీలక మని పేర్కొన్నారు. తెలంగాణ మైనారిటీ రె సిడెన్షియల్ జహీరాబాద్ లో 25 మంది వి ద్యార్థులు చదివి డాక్టర్లు అయ్యారని ఆ యన గుర్తు చేశారు నారాయణఖేడ్ నియో జకవర్గంలోని మైనారిటీ విద్యార్థులు 5వ తరగతి నుంచి 8వ తరగతి వరకు, అలాగే ఇంటర్మీడియట్ కోర్సుల్లో టీజీఎంఆర్ఈ ఐఎస్ పాఠశాలలు, కళాశాలల్లో ప్రవేశాలు పొందాలని సూచించారు. తెలంగాణ ప్రభు త్వం అందిస్తున్న నాణ్యమైన విద్య, వసతి, ఇతర సౌకర్యాలనువిద్యార్థులుసద్వినియో గం చేసుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్ల లను టీజీఎంఆర్ఈఐఎస్‌లో చేర్పించాలని ఆయన కోరారు.

# ఉత్తమ జర్నలిస్ట్ జాతీయ పురస్కార గ్రహీత గరిగే సుమన్

**•-సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి, శ్రీ దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా ఆవార్డ్ స్వీకరణ.**



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ ఏప్రిల్ 20/ అక్షరం న్యూస్ –:

తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్, తెలంగాణ సంస్కృతి సాహితీ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సంస్కృతి, సాహిత్యంతో పాటు దేశ సంస్కృతి, సంప్రదాయాలను మరింత ప్రపంచ వ్యాప్తం చేయడం తోపాటు, వివిధ రాష్ట్రాల ప్రతిభ గల వ్యక్తుల ప్రతిభా పాటవాలను ప్రపంచవ్యాప్తంగా వెలుగులోకి తీసుకురావడం కోసం తమ సంస్థ నిరంతరం కృషి చేస్తుందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మాచవరం గౌరీ శంకర్ తెలిపారు. ఆదివారం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మాచవరం గౌరీశంకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ గా సేవలందిస్తున్న పబ్లిక్ టివి జర్నలిస్ట్ గరిగే సుమన్ ను జాతీయ పురస్కారం – 2026 అవార్డును సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్ర చారీ కత్రోజు, సరస్వతీ పుత్రుడు శ్రీ దైవజ్ఞ శర్మ, సూరేపల్లి విజయల చేతుల మీదుగా శాలువాతో సత్కరించి మేమోంటో ను అందించారు. ఈకార్యక్రమంలో విశిష్ట అతిథులుగా స్వరవాహిని విద్యా మందిర్ సంగీత శిక్షణాలయం చైర్మన్ సిహెచ్ ప్రసన్న లక్ష్మీ, శ్రీ లలిత నృత్యాలయం చైర్మన్ ఎం లలిత, సాఫ్ట్వేర్ రంగానికి చెందిన రంగ ప్రసన్న కుమారి, మువ్వ డ్యాన్స్ అకాడమీ కొంద్ర రమాదేవి, సన్నమూరి శ్రీనివాస్, రచయిత తూముల మణికోట రాజశేఖర్, గాయకులు కుందారం సంజయ్, జై భీమ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు జి ఉమాదేవి, జై భీమ్ పార్టీ లీగల్ అడ్వైజర్ మంజుల పూజారి, మాచవరం నరసింహ, సాయి శ్రీనివాస్, దీపక్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవార్డు అద్దుకున్న సీనియర్ జర్నలిస్ట్ గరిగే సుమన్ ను తోటి జర్నలిస్టులు అభినందించారు.

# రఘునాథపల్లి మండల కేంద్రంలోఘనంగా ఏపీ సీఎం జన్మదిన వేడుకలు




జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), ఏప్రిల్ 20: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినం సందర్భం

గా మండల కేంద్రంలో టీడీపి నాయకులు సోమవారం కేకు కట్ చేసి పలువురికి స్వీట్లు, పండ్లు పంపిణీ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపి మండల అధ్యక్షుడు బొక్క రామచంద్రయ్య, జిల్లా నాయకులు ఎడ్ల మల్లేష్, ఎండి.జహంగీర్, మండల నాయకులు కొంగరి నర్సింగరావు, మాస శివశంకర్, మారాటి వీరస్వామి, ఉమ్మగోని నర్సయ్య, గండికోట యాదగిరి, మచ్చ మధు. పిన్నింటి మల్లయ్య, పన్నాల వెంకటరమణ, గాజులపాటి అజయ్, నాగేష్,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

అంజనాపురం గ్రామంలో

# ఉపసర్పంచ్ కేతినేని చలపతిరావు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**•చలివేంద్రాన్ని ప్రారంభించిన**

**•ఎంపిడిఓ శ్రీధర్ రాజు,**



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 తల్లాడ (అక్షరం న్యూస్)

వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలగవరం గ్రామంలో ఉప సర్పంచ్ కేతినేని ఆధ్వర్యంలో చలివేంద్రం ను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా ఎంపిడిఓ అంబడి శ్రీధర్ రాజు సర్పంచ్ నల్లగొర్ల రాధా కృష్ణయ్య చలివేంద్రాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రస్తుతం ఎండలు అధికంగా ఉండడంతో ప్రజలకు చల్లని నీటిని అందించేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం మంచి నిర్ణయం అని తెలిపారు. ప్రజలు ఎండల్లో తిరక్కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి శ్రీనివాసరావు, వార్డు సభ్యులు, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు రఘునాథపల్లి మండల కేంద్రంలో35వ డీసీసీ బ్యాంకు ప్రారంభం




జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) ఏప్రిల్ 20 : రఘునాథపల్లి మండల కేంద్రంలోజిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ)35వ బ్రాంచ్ ను నేడు(మంగళవారం) ప్రారంభం కానున్నట్లు జిల్లా కేంద్ర సహకా ర బ్యాంకు సీఈవో వజీర్ సుల్తాన్ తెలిపారు బ్యాంకును స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఇంతకు ముందు డీసీసీ బ్యాంకు సేవల కోసం రైతులు జనగామ జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేది. రఘునాథపల్లిలో బ్యాంకు ఏర్పాటుతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తక్కువ వడ్డీకి పంట రుణాలు, స్వయం ఉపాధికి సంబందించిన రుణాలతో పాటు బంగారు ఆభరణాలపై రుణాలు అందుబాటులోకి రానున్నాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో భాగంగా రైతులు, ప్రజలకు డిజిటల్ బ్యాంకింగ్ తదితర సేవలు అందించడమే లక్ష్యంగా రఘునాథపల్లిలో నూతన శాఖ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# రైతులుకొనుగోలు కేంద్రాలలోనే ధాన్యంను విక్రయించాలి

**• జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారు జోడురాంబాబు**





జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఏప్రిల్ 20: రైతులు దళారుల బారిన పడి నష్టపోవద్దనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు. మండలంలోని ఫతేషాపు ర్, లక్ష్మితండ, ఇబ్రహీంపూర్, మాదారం, మంగలి బండ తండా, సోమయ్యకుంటతండాలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొన గోలు కేంద్రాలను జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబుతో పాటు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి ధాన్యం ఏ గ్రేడ్ క్వింటాళుకు రూ.2389, బి గ్రేడ్ కు రూ.2369 మద్దతు ధరతో పాటు సన్న రకానికి క్వింటాళుకు రూ.500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. రైతులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ఆయన కోరారు కార్యక్రమంలో సర్పంచ్ లు అక్కెనపల్లి సుజాత సత్యానారయణ, పోకల శ్రీనివాస్, అరూరి సరిత మల్లేష్. రామచంద్రు, ఈరియానాయక్,ఉప సర్పంచ్ బాల్నే శ్రీనివాస్, ఐకేపి ఏపిఎం వినీల, సిసి ఎల్లస్వామి, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండి.బాషుమియా. పర్మ సిద్ధేశ్, తోటకూరి రమేష్, నాయకులు లింగాజీ, కోళ్ల రవి, వీరోజి, హయత్ ఆలీ. గొట్టం కరుణాకర్ రెడ్డి, గుడి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 /వైరా (అక్షరం న్యూస్)

వైరా: ఈనెల 11న వైరా పాత సెంటర్ సెంటర్ కాంగ్రెస్ ఆఫీస్ సమీపంలో ఆటో ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం పెనుబల్లి మండలం గంగదేవిపాడు గ్రామానికి చెందిన మాలోత్ కృష్ణ (55) ఖమ్మం నుండి పెనుబల్లి వెళుతుండగా ద్విచక్ర వాహనం అడ్డురావడంతో ఆటోపాల్టి కొట్టింది ఈ మేరకు గాయాలపాలైన మాలోత్ కృష్ణను పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై పుష్పాల రామారావు తెలిపారు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఆర్టీసీ బస్సులో గుండె పోటుతో వ్యక్తి మృతి



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 /వైరా (అక్షరం న్యూస్)

వైరా.:ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న దుంప ధర్మయ్య అనే ప్రయాణీకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కల్లూరు మండలం టేకులపల్లి గ్రామానికి చెందిన దుంప ధర్మయ్య అతని భార్య ఇద్దరు ఖమ్మం వెళ్ళి ధర్మయ్య కు ఆరోగ్య పరీక్షలు చేయించుకుని తిరిగి వైరా వచ్చి మార్కెట్ లో కూరగాయలు కొనుక్కుని స్వగ్రామం టేకులపల్లి వెళ్లేందుకు సత్తుపల్లి డిపో కు చెందిన పల్లెవెలుగు బస్సెక్కి బే రేజెస్ కార్పొరేషన్ (బాట్లింగ్ యూనిట్) సమీపం లో ఉండగా ధర్మయ్య పరిస్థితి విషమించగా 108 కు సమాచారం అందించారు. వైరా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చేర్చుకో లేదని వెంటనే ఖమ్మం తరలిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. సహజమరణం అయినందున ధర్మయ్య మృతదేహాన్ని అతని బంధువులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

**అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత.**



వికారాబాద్ జిల్లా/ దోమ / ఏప్రిల్ 20 / అక్షరం న్యూస్ –:

దోమ మండల పరిధిలోని గుండాల గ్రామానికి చెందిన చెవిటి అంతప్ప మరణవార్త తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డి. జగత్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అంతప్ప మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, వారి అంత్యక్రియల నిమిత్తం తన వంతు సహాయంగా 5,000/- ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా జగత్ రెడ్డి మాట్లాడుతూ అంతప్ప కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భవిష్యత్తులోనూ తమ వంతు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమ వారం కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా యంత్రాంగం





- 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహణ..
- ఏప్రిల్ 20 నుండి 26 వరకు ప్రత్యేక కార్యక్రమాలు..
- 166 హాస్టళ్లు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో కిచెన్ శానిటేషన్ డ్రైవ్..
- ఫీల్డ్ స్థాయిలో విస్తృతంగా పర్యవేక్షణ చేసిన అధికారులు..
- విద్యార్థుల ఆరోగ్యం, శుభ్రతపై ప్రత్యేక దృష్టి..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 (అక్షరం న్యూస్)
 ్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ వారం కార్యక్రమం విజయవంతంగా ప్రారంభమైంది.వెల్ఫేర్ వీక్ కార్యక్రమం నిర్వహణ కోసం జిల్లాలోని హాస్టల్స్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలు, రెసిడెన్షియల్ గురుకులాలకు మండల స్థాయి అధికారులను పర్యవేక్షణ అధికారులుగా, ఇన్చార్జులుగా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా మొదటి రోజు సోమవారం సంబంధిత అధికారులు ఫీల్డ్ స్థాయిలో రెసిడెన్షియల్ విద్యాసంస్థలను సందర్శించి కిచెన్, శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, జిల్లా వ్యాప్తంగా 166 హాస్టళ్లు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (ఖ+దీఎం), రెసిడెన్షియల్ పాఠశాలల్లో కిచెన్ శుభ్రత కార్యక్రమం విజయవంతంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఏఈ, డిఈలు, ఎంపీడీవోలు ప్రత్యక్షంగా పాఠశాలలను సందర్శించి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా విద్యాసంస్థల పరిసరాలను పరిశీలించి, శుభ్రత స్థాయిని తనిఖీ చేయడంతో పాటు కామన్ డైట్ అమలు పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా శానిటేషన్ ప్రాముఖ్యతను వివరించి, పరిశుభ్రతను ఖచ్చితంగా పాటించాలని సూచించారు.వెల్ఫేర్ వీక్ లో భాగంగా ఏప్రిల్ 21న వెల్ఫేర్ విద్యార్థులకు టాలెంట్ టెస్ట్, ఏప్రిల్ 22న హాస్టల్స్ కు ఉన్న చిన్న పాటి మరమ్మతులు చేపట్టడం, ఏప్రిల్ 23న తల్లి దండ్రులు- ఉపాధ్యాయుల సమావేశం, ఏప్రిల్ 24న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ఏప్రిల్ 25న విద్యార్థులకు సమ్మర్ క్యాంపులు, ఏప్రిల్ 26న బడి బాట కార్యక్రమం నిర్వహించనున్నారు.జిల్లాలోని అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి వెల్ఫేర్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి విద్యార్థులకు ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.





## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు

- ఎంపీడీవో శ్రీధర్ రాజు, సర్పంచ్ భూక్యా కాళోజీ
- చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన సర్పంచ్ భూక్యా కాళోజీ, ఉప సర్పంచ్, అభినందించిన గ్రామస్తులు..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 20 / తల్లాడ (అక్షరం న్యూస్)
తల్లాడ మండల పరిధిలోని తెలగవరం గ్రామంలో ఉప సర్పంచ్ సిలువేరు నరసింహారావు ఆధ్వర్యంలో రాములోరి గుడి వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో ఏ. శ్రీధర్ రాజు, తెలగవరం గ్రామం సర్పంచ్ భూక్యా కాళోజీ హాజరైఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సమీపంలో ప్రజల దాహాన్ని తీర్చేందుకు వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకుచలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించారు. వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతాయని ప్రస్తుతం ఎండలు అత్యధికంగా ఉండటంతో ప్రజలకు చల్లని నీటిని అందించేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం మంచి నిర్ణయమని చెప్పారు.ప్రజలు ఎండలో తిరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేయడానికి దాతలు కూడా ముందుకు రావాలి గ్రామంలో యువత కూడా జాగ్రత్తలు తీసుకుంటూ సేవా కార్యక్రమంలో ముందు ఉండాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ, శ్రీనివాసరావు ,వారాల అజయ్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ వెంకటరామారావు, మహేంద్ర, డీలర్ నరసింహారావు, ఏసు, నాగు, బద్దు,గాంధీ పంచాయతీ సిబ్బంది. గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలి

•మాజీ ఎంపీటీసీ రాఘవపురం రాములు.



వికారాబాద్ జిల్లా / దోమ / ఏప్రిల్ 20 / అక్షరం న్యూస్ –:
యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలని మాజీ ఎంపీటీసీ రాఘవపురం రాములు అన్నారు. సోమవారం దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన యువకులు క్రికెట్ టోర్నమెంట్ను ఏర్పాటు చేసుకోగా, ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి యువకుడు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకొని ముందుకు సాగేందుకు కృషిచేయాలన్నారు. క్రీడలు శారీరక, మానసిక దృఢత్వానికి ఎంతో దోహదపడుతాయని, స్నేహ పూర్వకంగా ఆడుకునేందుకు శ్రద్ధ చూపాలన్నారు. గ్రౌండ్లో ఎలాంటి అల్లర్లు, గొడవలు లేకుండా ప్రశాంత వాతవణంలో నిర్వహించునేలా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం క్రీడాకారుల బహుమతుల ప్రదానం కోసం రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. దాంతో పాటు క్రీడల్లో అత్యాధిక రన్స్ చేసిన క్రీడాకారుడికి మోహిన్అఖిల్ అట్లాస్ సైకిల్ను బహుమతిగా అందిస్తామని చెప్పగా, గ్రామ వార్డు సభ్యులు సైతం మొదటి బహుమతి రూ.10 వేలు, రెండవ బహుమతి రూ. 6 వేలు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మెసిన్ పాష, గ్రామ వార్డు సభ్యులు కొనగాళ్ల నర్సింహులు, ముద్దం ప్రవీణ్ యాదవ్, బెస్త నర్సింహులు, కుర్వ రమేశ్. రాజేశాయాదవ్, ముద్దం నర్సింహులు, మడుగు వెంకటయ్య, రాషాత్ పాష, కోళ్ల రమేశ్, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు బొంపల్లి వెంకటేశ్, మాజీ వార్డు సభ్యులు బోయిని చంద్రశేఖర్, చాకలి భాస్కర్,బొంపల్లి వెంకటేశ్, మాజీ వార్డు సభ్యులు బోయిని చంద్రశేఖర్, చాకలి భాస్కర్, కోళ్ల నర్సింహులు, ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## రోజు 2 లేదా 3 కప్పుల కాఫీ తాగితే డిప్రెషన్ తగ్గుతుంది.. సైంటిస్టుల అధ్యయనంలో వెల్లడి



జశీటటవవ । ప్రతిరోజూ కాఫీ తాగడం ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు కలిగిస్తుందని ఇప్పటికే పలు అధ్యయనాలు సూచించాయి. స్ట్రోక్, టైప్-2 డయాబెటిస్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో కాఫీ సహాయపడుతుందని చెబుతున్నారు. అయితే ఎంత వరకు తాగితే మంచిది? అనే సందేహం చాలామందిలో ఉంటుంది. ఏదైనా పరిమితి దాటితే దుష్ప్రభావాలు తప్పవు. ఇటీవల జరిగిన ఒక భారీ స్థాయి అధ్యయనం ప్రకారం, రోజుకు 2-3 కప్పుల కాఫీ తాగడం ఆందోళన (ఆంక్షైటీ), డిప్రెషన్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని తేలింది. ఖీబఃఖిఖ ఖఅఅజవతీంఎ కి చెందిన పరిశోధకులు 4.61 లక్షలకుపైగా ఆరోగ్యవంతుల డేటాను విశ్లేషించారు. వీరిని సగటున 13.4 సంవత్సరాల పాటు పరిశీలించారు. ఈ అధ్యయనం జీశీబతీఖ్రీ శీట ాటటవవ్షిఅజవ ఐఅంశీతీఎవతీంలో ప్రచురితమైంది. ఇందులో కాఫీ వినియోగం, మానసిక ఆరోగ్యానికి మధ్య జీ-ఆకార సంబంధం ఉందని తేలింది. అంటే మితమైన మోతాదులో కాఫీ తాగినవారికి అత్యధిక ప్రయోజనం కనిపించినట్లు స్పష్టమైంది.తగ్గిన ఆందోళన, డిప్రెషన్ ప్రమాదం..రోజుకు 2-3 కప్పుల కాఫీ తాగినవారిలో ఆందోళన, డిప్రెషన్ ప్రమాదం తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. కాఫీ తాగని వారితో పోలిస్తే రోజుకు మూడు కప్పుల కంటే ఎక్కువ తాగిన వారిలో కూడా రిస్క్ తక్కువగా ఉంది. అయితే మూడు కప్పుల కంటే ఎక్కువ తాగడం వల్ల ఇతర అదనపు ప్రయోజనం ఏమీ కనిపించలేదు. అలాగే డీకాఫ్ కాఫీ (కెఫీన్ లేకుండా) తీసుకున్నవారిలో ఈ రక్షణాత్మక ప్రభావం కనిపించలేదు. దీంతో కెఫీన్ కీలక పాత్ర పోషిస్తుందని పరిశోధకులు భావిస్తున్నారు. పరిశోధకుల ప్రకారం కెఫీన్లో ఉండే యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు గట్ (జీర్ణ వ్యవస్థ) ఆరోగ్యంపై ప్రభావం, న్యూరోట్రాన్స్మిటర్లపై ప్రభావం వంటి అంశాలు మూడ్ను నియంత్రించడంలో సహాయపడతాయి. దీంతో ఒత్తిడి తగ్గుతుంది.

### భారంగా మారుతున్న మానసిక ఆరోగ్య సమస్యలు..

అయితే ఈ అధ్యయనం కారణ-ఫలిత సంబంధాన్ని (ఝబంవ ఖఅ వటటవమ్) పూర్తిగా నిరూపించలేదని కూడా వారు స్పష్టం చేశారు. మెదడు పనితీరును నేరుగా కొలవలేదు. గత దశాబ్దంలో మానసిక ఆరోగ్య సమస్యలు ప్రపంచవ్యాప్తంగా పెద్ద భారం అవుతున్నాయని పరిశోధకులు పేర్కొన్నారు. అందుకే జీవనశైలి, ఆహారపు అలవాట్లలో మార్పులు వంటి నివారణ చర్యలు అవసరమని వారు సూచిస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన అశ్వరావుపల్లి సర్పంచ్



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఏప్రిల్ 20: మండలంలోని అశ్వరావుపల్లి గ్రామ సర్పంచ్ చైతన్య- రాజు సోమవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు ఆధ్వర్యంలో హన్మకొండలోని కనకదుర్గ కాలనీలోని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాసంలో మర్యాదపూ ర్వకంగా ఆయనను కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కడియం శ్రీహరి అశ్వరావు పల్లి గ్రామ స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన చైతన్య- రాజు,ఉప సర్పంచ్,వార్డు సభ్యులకు అయన కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వా నించారు, అనంతరంఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీలో కొత్త,పాత అనే తారతమ్యం లేకుండా గ్రామ అభివృద్ధికి అందరు కలిసి కట్టుగా కృషి చేయాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకా లను అర్హులైన పేదలకు అందే విధంగా చూడాలన్నారు. ప్రజాప్రతినిధులు అవినీతికి దూరంగా ఉంటూ నిజాయితీగా పని చేయాలని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్,కాంగ్రెస్ జిల్లా నాయకులు నామాల బుచ్చ య్య, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి పంటలను నమోదు చేయించుకోవాలి.. ఏఈఓ హారిక

వికారాబాద్ జిల్లా/ దోమ / ఏప్రిల్ 20 / అక్షరం న్యూస్ –:
యాసంగి సీజన్లో పంటలు సాగు చేసిన రైతులు వెంటనే తమ వివరాలను రైతువేదికల్లో నమోదు చేయించుకోవాలని అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ జాయిని హారిక ఒక ప్రకటనలో కోరారు. పంట నమోదు వివరాల ఆధారంగానే ప్రభుత్వ పథకాలు, రైతు భరోసా మరియు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయానికి అవకాశం ఉంటుందని ఆమె పేర్కొన్నారు. కావున, రైతులు మోత్కూరు రైతు వేదిక క్లస్టర్లో సాగు వివరాలు నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు.



# కవిత పార్టీతో బిఆర్ఎస్‌కే దెబ్బ !



హైదరాబాద్,ఏప్రిల్ 20 తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్తపార్టీ ప్రకటన మరో నాలుగు రోజుల్లో రానుంది. ఆమె దూకుడు గా రాజకీయాలు నెరపుతున్నారు. టిఆర్ఎస్ పార్టీ పేరు ఖాళీగా ఉంది కనుక దానిని ఎవరైనా వాడుకో వచ్చని అన్నారు. అయితే ఈ నెల 25న ఆమె పార్టీ ప్రకటించనున్నారు. అప్పుడే పార్టీ పేరు ఏంటన్నది తెలుస్తుంది. ఈలోగా చేరికలను ప్రోత్సహిస్తున్నారు. దళితులు, ఆదివాసీలు, బిసిలు లక్ష్యంగా ఆమె చేరికలను ప్రోత్సహిస్తున్నారు. ఇకపోతే టిఆర్ఎస్ పార్టీని పునరుద్ధరించే ఆలోచన ఉన్నట్లు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఇటీవల ప్రకటించారు. దీంతో ఇప్పుడు టిఆర్ఎస్ కవితకు దక్కిందా లేదా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే తెలంగాణ ఏర్పడ్డ తర్వాత రెండు పర్యాయాలు అధికారం దక్కడంతో అహంకారంతో విర్రవీగడం, ప్రజలను కావాలనే దూరం పెటట్డం, సిఎం ప్రజలను కలవాల్సిన పనిలేదని చెప్పడం లాంటివన్నీ ప్రజలు గమనించారు. బుద్ధి చెప్పాలన్న నిర్ణయానికి వచ్చిన ప్రజలు కెసిఆర్‌ను ఓడించారు. ఎపిలో కూడా జగన్ ఇలాగే నిరంకుశంగా పాలించారు. సొంత డబ్బా కొట్టుకోవడం, సొంత ప్రయోజాలే పాలనగా చూడడం, మద్యం, ఇసుక, మట్టి మాఫియాలు పెరగడం వంటి కారణాలన్నీ తోడయ్యాయి. ప్రజాధనంతో విశాఖలో ఇంద్రభవనాలు కట్టుకోవడం వంటివన్నీ ఎదురుదెబ్బతీసాయి. అందుకే 11 సీట్లకే పరిమితం చేశారు. పాలకులు ఒళ్లు దగ్గరపెట్టుకుని పాలించాలి. తెలంగాణలో ఇప్పుడు రేవంత్ రెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులు కూడా ఇదేవిధంగా పనిచేస్తున్నారు. పైకి ప్రజాపాలన అని చెప్పి ప్రకటనలు చేయడం తప్ప, ఒక్క అభివృద్ధి పని జరగడం లేదు. ఇది రేవంత్ కూడా గుర్తించాలి. లేకుంటే కాంగ్రెస్ పార్టీకి కూడా ఇదే గతి పడుతుంది. ఇకపోతే అపర చాణక్యుడిగా పేరొందిన కేసీఆర్ 2023 ఎన్నికల్లో ఓడిపోయాక కనసీం అసెంబ్లీకి రావడం లేదు. ప్రజల్లోకి రావడం లేదు. ఠంచన్‌గా జీతాలు మాత్రం పొందుతున్నారు. ఈ క్రమంలో పార్టీ పేరును మళ్లీ తెలంగాణ రాష్ట్ర సమితిగా మార్చే విషయం పరిశీలిస్తున్నామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చాలనుకున్నప్పుడు అది సరైన నిర్ణయం కాదని వచ్చిన విమర్శలను పట్టించుకోలేదు. సరికదా జాతీయ పార్టీగా ప్రకటించి పలు రాష్ట్రాల్లో ఊరేగారు. తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చాలనుకోవడం ఆత్మహత్యాసదృశం అవుతుందని వచ్చిన హెచ్చరికలను పెడచెవిన పెట్టారు. తెలంగాణ అన్న పేరుకు దూరమవడం తెలివి తక్కువ నిర్ణయమని గుర్తించలేకపోయారు. పార్టీలోని మెజారిటీ నాయకులు కూడా ఇదే అభిప్రాయంతో ఉండేవారు. అయితే ఎవరూ నోరు విప్పడానికి సాహసించలేకపోయారు. భిన్నాభిప్రాయాలను కేసీఆర్ ప్రోత్సహించేవారు కాదు. ఎవరు కూడా ఆయన నిర్ణయాలను నిలదీసే ధైర్యం చేసేవారు కాదు. ఇది పార్టీలో ప్రజాస్వామ్యం లేదనడానికి నిదర్శనం. కెసిఆర్ చెప్పిందే వేదం అన్నట్లుగా పార్టీ నడిచింది. ప్రాంతీయ పార్టీల్లో ఇది సహజమే అయినా ఆలోచనలను పంచుకోవాలి. కేసీఆర్‌లో అపర చాణుక్యుడని, అనేక తెలివితేటలు ఉన్నాయని, ఆయన వేసే రాజకీయ ఎత్తుగడలకు తిరుగుండదని, ఆయన ఎలా చెబితే అలాగే జరుగు తుందని నమ్మే స్థితికి పార్టీ నేతలు వచ్చారు. ఈ కారణంగానే తెలంగాణ రాష్ట్ర సమితిని జాతీయ పార్టీగా విస్తరించి భారత రాష్ట్ర సమితి పేరిట ఇతర రాష్ట్రాలలో కూడా పోటీ చేసి తగినన్ని సీట్లు గెలుచుకొని కేంద్రంలో చక్రం తిప్పుతానని కేసీఆర్ పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్నారు. ఇతర ప్రాంతీయ పార్టీల నాయకులను కలిసి తనకుతాను అతిపెద్ద నాయకుడిగా ఊహించుకున్నారు. జాతీయ రాజకీయాల పేరుతో నేల విడిచి సాము చేసిన కెసిఆర్ బొక్కబోర్లా పడ్డారు. తెలంగాణను బాగుచేయకుండా, అవినీతికి గేట్లు తెరిచి, జాతీయ రాజకీయాలు అంటూ కేసీఆర్ ఊరేగడాన్ని తెలంగాణ సమాజం కూడా హర్షించలేదు. ఫలితంగానే 2023లో కెసిఆర్ ఓడించారు. పార్టీలో సమష్టి నిర్ణయాలు, ఆలోచనలకు తావులేకుండా చేయడం వల్లనే కేసీఆర్ రాజకీయంగా దెబ్బతిన్నారు. దీనికితోడు తెలంగాణ ఉద్యమంతో సంబంధం ఉన్న వారిని బయటకు తరిమేశారు. తమకు తిరుగు లేకుండా చూసుకున్నారు. పార్టీలో పోరాటం చేసిన వారెవరూ లేకుండా చేయడం వల్లనే బీఆర్ఎస్‌కు ప్రస్తుత దుస్థితి ఏర్పడింది. తండ్రీ, తనయులదే పెత్తనంగా సాగింది. ఇద్దరు నేతల్లో నియంతృత్వ పోకడలు పెరగడంతో సమష్టి నిర్ణయాలకు ఆస్కారం లేకుండా పోయింది. అధికారంలో ఉన్నప్పుడు తప్పులు చేశామని ఇంత కాలానికి కేటీఆర్ అంగీకరించారు. ఇదొక శుభ పరిణామం. అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో, అతిశయంతో వ్యవహరించిన వారికి గుణపాఠాలు తప్పవు. ఎన్టీఆర్ అంతటి నాయకుడు కూడా ఎన్నికల్లో ఓడిపోయారు. ఈ ఉదంతాలు తెలిసి కూడా కేసీఆర్ అదే బాటలో అహంభావంతో వ్యవహరించారు. నేల విడిచి సాము చేశారు. పరాజయం మూటగట్టుకున్నారు. ఏ పార్టీకైనా బలమైన నాయకుడు ఎంత ముఖ్యమో స్వతంత్రంగా ఆలోచించి ప్రజాభిప్రాయాన్ని అధినాయకుడికి నిక్కచ్చిగా చెప్పగలిగిన నాయకులు కూడా అంతే అవసరం. కేవలం కొడుకు, అల్లుళ్లను పట్టుకుని వేలాడడం వల్లనే ఈ దుస్తితి ఏర్పడింది. కూతరు కవిత బయటకు పోయింది. ఆమె పార్టీ పెడితే మొదట దెబ్బతినేది కూడా బిఆర్ఎస్ అని గుర్తించాలి.

# పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో అన్న క్యాంటీన్లు

- విజయవాడ పటమటలో అన్నక్యాంటీన్ ప్రారంభం
- ఎన్టీఆర్ స్ఫూర్తితో ప్రారంభించామన్న చంద్రబాబు



విజయవాడ,ఏప్రిల్20 ప్రతి ఒక్కరి కడుపు నిండా లని.. ఎవరూ ఆకలిలో ఉండకూడదనేదే అన్న క్యాంటీన్ల ప్రధాన లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అన్న ఎన్టీఆర్.. తిరుమలలో ప్రారంభించిన అన్నప్రసాదం కార్యక్రమం స్ఫూర్తితో ఈ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామన్నారు. సోమవారం విజయవాడ పటమటలో అన్న క్యాంటీన్‌ను సీఎం చంద్రబాబు దంపతులు ప్రారంభించారు. అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. పేద వారికి కేవలం దానం చేసినట్లుగా కాకుండా, వారు గౌరవ ప్రదమైన వాతావరణంలో.. శుభ్రమైన, నాణ్యమైన పౌష్టికాహారాన్ని పొందేలా చూడటమే ఈ కార్యక్రమం ప్రత్యేకత అని చెప్పారు. ?ఇక్కడ ప్రత్యేకమైన క్యాంపస్, కాంపౌండ్ వాల్, పరిశుభ్రమైన వాతావరణం ఉంటుందని పేర్కొన్నారు. కేవలం రూ.5లకే ఉదయం, మధ్యాహ్నం, రాత్రి మూడు పూటలా భోజనం అందిస్తున్నారని వివరించారు. ఆటో డ్రైవర్లు, ముఠా కార్మికులు, రోడ్లు ఊడ్చేవారు, ఇతర సామాన్య ప్రజలకు ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన ఆశాబావం వ్యక్తం చేశారు. ఇస్కాన్ ఫౌండేషన్ వారు సెంట్రలైజ్డ్ కిచెన్ ద్వారా చాలా రుచికరమైన, నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 269 అన్న క్యాంటీన్లు పని చేస్తున్నాయని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఇటీవల 62 కొత్త క్యాంటీన్లను ప్రారంభించా మన్నారు. త్వరలోనే మరో 5 క్యాంటీన్లు ప్రారంభించి.. వాటి సంఖ్యను 274 కు చేర్చనున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లలో రూ.76 లక్షల వ్యయంతో మూడు పూటలా ఉచిత భోజనం అందించేందుకు ముందుకు వచ్చిన తన సతీమణి నారా భువనేశ్వరిని ఈ సందర్భంగా చంద్రబాబు అభినందనలతో ముంచెత్తారు. ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా.. ఒక పూట భోజనం లేదా ఒక రోజు క్యాంటీన్ ఖర్చును భరించడం ద్వారా ఈ అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ప్రజలను కోరుతున్నామన్నారు. ఇది కేవలం ప్రభుత్వం చేసే పని మాత్రమే కాకుండా, ప్రజలందరూ ఒక స్ఫూర్తితో కలిసి రావాల్సిన వేదిక ఇది అని పేర్కొన్నారు. ప్రజలను ఆదుకునే కార్యక్రమాలు నిరంతరాయంగా జరగాల్సి ఉందన్నారు. ఇది కేవలం ఒక పూట ఆహారం అందించడంతో ముగిసిపోయేది కాకూడదని.. ?ప్రజల అభివృద్ధి కోసం దీర్ఘకాలిక ప్రణాళికలతో ముందుకు వెళ్లాల్సి ఉందని చెప్పారు. వారిని మనతో సమానంగా అన్ని రంగాల్లో పైకి తీసుకురావాల్సి ఉందని చెప్పారు. సమాజంలో ఉన్న ఆర్థిక అసమానత లను తగ్గించే దిశగా ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అదే నిజమైన ప్రజాస్వామ్యం, సమాజానికి స్ఫూర్తి కూడా అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అంటేనే 'అన్నపూర్ణ' అని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎవరూ కూడా ఆకలితో అలమటించ కూడదన్నారు. గత ప్రభుత్వం పేదలకు అన్నం పెట్టే 'అన్న క్యాంటీన్లను' మూసివేసిందని విమర్శించారు. భోజనం పెట్టే వారిపై తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేయడం వారి ప్రవర్తనకు నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని పేదలను ఆదుకోవడానికి అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలంటూ ప్రజలకు ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.




# ప్రజలకు సేవచేయడమే బాబు తపన

- కొడుకు అయినందుకు గర్విస్తున్నా
- ఎక్స్ వేదికగా లోకేశ్ వెల్లడి
- టిడిపి కార్యాలయంలో ఘనంగా వేడుకలు

అమరావతి,ఏప్రిల్ 20 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఆయన కుమారుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా వేదికగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు సోమవారం తన ఎక్స్ ఖాతాలో ఎమోషనల్ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'గౌరవనీయులైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆయన స్ఫూర్తిదాయకమైన నాయకుడు. ఆయనను 'నాన్న' అని పిలిచే అదృష్టం నాకు ఉందని అన్నారు. ఏళ్లు గడిచే కొద్దీ ప్రజాసేవపై చంద్రబాబు తపన మరింత బలపడుతోంది. అనుభవం, దూరదృష్టితో ముందుండి నడిపిస్తున్న తీరు ఆదర్శప్రాయం. కష్టసమయంలో పట్టుదల, ప్రజల పట్ల అంకితభావం మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. చంద్రబాబు ఎల్లప్పుడు ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నా' అని లోకేశ్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ కార్యకర్తలు, అభిమానులు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. కేక్ కటింగ్, అన్నదానం, రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించి తమ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సోషల్ మీడియా వేదికగా కూడా సీఎంకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో టీడీపీ శ్రేణులు వివిధ సేవా కార్యక్రమాలు, సంబరాలతో చంద్రబాబు జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు.టీడీపీ కేంద్ర కార్యాలయంలో సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, వర్ల రామయ్య, టీడీ జనార్ధన్ కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం పుట్టినరోజు వేడుకల్లో పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 30 వరకు అజారుద్దీన్ మంత్రి పదవి

- ఈలోగా ఎమ్మెల్సీగా గవర్నర్ ఆమోదించాలి
- సిఎం వినతితో గవర్నర్ ఆమోదంస్తారా అన్న ఉత్కంఠ



హైదరాబాద్,ఏప్రిల్ 20 గతేడాది అక్టోబర్ 31న అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. నిబంధనల ప్రకారం చట్టసభల్లో సభ్యుడు కాకుండా మంత్రి పదవి చేపడితే కచ్చితంగా ఆరు నెలల్లో ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీగా ఎన్నిక కావాల్సి ఉంటుంది. అజారుద్దీన్‌కు ఈ నెల 30తో ఆ గడువు ముగుస్తుంది. ఈలోగా ఆయన ఎమ్మెల్సీ కాకపోతే మంత్రి పదవికి రాజీనామా చేయక తప్పదు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ముందు హడావిడిగా ఆయనను కేబినేట్‌లోకి తీసుకున్నారు. ప్రస్తుతం గవర్నర్ కోటాలో రెండు ఎమ్మెల్సీ పదవులు ఖాళీగా ఉన్నాయి. వీటిపై గత బీఆర్ఎస్ నుంచి వివాదాలు కొనసాగుతున్నాయి . కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కోదండరాం, అమీర్ అలీఖాన్ పేర్లను మంత్రివర్గం సిఫార్సు చేసింది. దీన్ని బీఆర్ఎస్ నేతలు న్యాయస్థానంలో సవాల్ చేశారు. ఇద్దరి ఎమ్మెల్సీ పదవులను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఆ తర్వాత మంత్రివర్గం అమీర్ అలీఖాన్ స్థానంలో అజారుద్దీన్ పేరును చేర్చి.. మళ్లీ కోదండరాం, అజారుద్దీన్ పేర్లను సిఫార్సు చేసింది కానీ, విషయం న్యాయస్థానంలో ఉండటంతో వారు ఎమ్మెల్సీలుగా ప్రమాణ స్వీకారం చేయలేదు. తెలంగాణలో ఎమ్మెల్సీల ఎంపికకు తమ ఉత్తర్వులు అడ్డుకావని ఇటీవల సుప్రీంకోర్టు చెప్పిన నేపథ్యంలో.. గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న ఎమ్మెల్సీ ఫైల్ క్లియరెన్స్ కోసం సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్‌ను కలిసినట్టు సమాచారం. వీరిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదించాలని కోరారు. ఈ వారం, పదిరోజుల్లో గవర్నర్ ఆమోదిస్తే అజారుద్దీన్ మంత్రిగా ఉంటారు. లేదంటే మళ్లీ మాజీ కాక తప్పదు. గవర్నర్ కోర్టులో ఇప్పుడు బాల్ ఉంది. ఇద్దరు ఎమ్మెల్సీల్లో కోదండరాం పేరును ఆమోదించేందుకు గవర్నర్ సానుకూలత వ్యక్తం చేసినట్టు తెలిసింది. అజారుద్దీన్ విషయంలో సందిగ్ధంలో ఉన్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. హెచ్‌సీఏ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో జరిగిన ఆర్థిక అవకతవకలపై ఏసీబీ కేసు నమోదైందని, మూడు ఎఫ్ఐఆర్‌లు ఉన్నాయని గవర్నర్ కార్యాలయం గుర్తించినట్టు తెలిసింది. రూ.3.8కోట్ల ఆర్థిక అవకతవకల మీద ఈడీ విచారణ ఎదుర్కొని, ఇదే కేసులో ఆయనపై చార్జ్‌షీట్ ఉన్నదని గుర్తించినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో ఫైల్‌ను న్యాయసమీక్షకు పంపినట్టు తెలిసింది. న్యాయనిపుణుల సలహా మేరకు తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు సమాచారం. రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్‌ను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నామినేట్ చేసేందుకు గవర్నర్ శివప్రతాప్ శుక్లా అభ్యంతరం వ్యక్తం చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) ఆర్థిక అవకతవకల కేసులో ఈడీ విచారణ ఎదుర్కొన్న నేపథ్యంలో ఆయన్ను నేరుగా ఎమ్మెల్సీగా ఆమోదించేందుకు అంగీకరించలేదని తెలిసింది. న్యాయనిపుణుల సలహా తీసుకున్న తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని గవర్నర్ తేల్చిచెప్పినట్టు తెలిసింది. అజారుద్దీన్‌కు మరో 10రోజులే డెడ్‌లైన్ ఉన్నది. ఆయన మంత్రిగా కొనసాగాలంటే ఈలోగా ఎమ్మెల్సీ కావాల్సిన అనివార్యత ఏర్పడింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం గవర్నర్‌తో భేటీ అయ్యారు. గవర్నర్ కోటాలో ముద్దసాని కోదండరాంరెడ్డి, మహ్మద్ అజారుద్దీన్ పేర్లను సిఫార్సు చేస్తూ రాష్ట్ర మంత్రివర్గం ఇప్పటికే గవర్నర్‌కు పంపింది. ఈ ఇద్దరు పేర్లను ఆమోదించాల్సిందిగా రేవంత్‌రెడ్డి గవర్నర్‌ను అభ్యర్థించారు. గవర్నర్ తీసుకునే నిర్ణయంతో ఈ ఇద్దరి భవితవ్యం ఆధారపడి ఉంది..

# గడ్డపోతారం పారిశ్రామికవాడలో అగ్నిప్రమాదం

## ఎరిత్రో ఫార్మా పరిశ్రమలో రియాక్టర్ పేలుడు

సంగారెడ్డి,ఏప్రిల్20 సంగారెడ్డి జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. గడ్డపోతారం పారిశ్రామికవాడలో ఉన్న ఎరిత్రో ఫార్మా పరిశ్రమలో అకస్మాత్తుగా రియాక్టర్ పేలుడు సంభవించింది. ఈ ఘటనతో ఒక్కసారిగా మంటలు పరిసర ప్రాంతాలను ఆవరించాయి. పేలుడు తీవ్రత ఎక్కువగా ఉండటంతో సమీప ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. దట్టమైన పొగ పరిశ్రమ పరిసరాల్లో వ్యాపించింది.సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేసే ప్రయత్నాలు ప్రారంభించారు. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పలు ఫ÷ర్ ఇంజిన్లు రంగంలోకి దిగాయి. పేలుడు కారణంగా ఎవరైనా గాయపడినారా లేదా అన్నది ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. పేలుడు ఎలా జరిగింది, రియాక్టర్‌లో ఏవైనా సాంకేతిక లోపాలున్నాయా అనే దానిపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా? లేదా అనే అంశంపైనా కూడా విచారణ జరుగుతోంది. ఈ ఘటనతో గడ్డపోతారం పారిశ్రామికవాడలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అధికారులు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# చెట్టును ఢీకొని కుప్పకూలిన ప్రైవేట్ జెట్

## ఇద్దరు పైలట్లు మృతి చెందినట్లు గుర్తింపు

రాయపూర్,ఏప్రిల్20: ఛత్తీస్‌గఢ్‌లోని జశ్‌పుర్ జిల్లా కొండ ప్రాంతంలో ప్రైవేటు జెట్ ఒకటి సోమవారంనాడు కుప్పకూలింది. ఆరా హిల్స్‌లో తొలుత చెట్టును ఢీకొని ఆ తర్వాత కుప్పకూలినట్టు స్థానికులు తెలిపారు. దీంతో మంటలు ఎగసిపడి పొగ చుట్టుపక్కలకు వ్యాప్తించినట్టు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో జెట్‌లోని పైలట్, కో-పైలట్ ఇద్దరూ మరణించినట్టు ప్రాథమిక సమాచారం. జెట్ కుప్పకూలిన సమయంలో అందులో ఇంకెవరైనా ఉన్నారా అనేది తెలియాల్సి ఉంది. జెట్ కుప్పకూలిన సమాచారం తెలిసిన వెటనే ఎస్ఎస్‌పీ లాల్ ఉమీద్ సింగ్ సహా సీనియర్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని సహాయక కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

# అఫిడవిట్లలో వందకోట్ల తేడా

విజయ్‌కు హైకోర్టు నోటీసులు

చెన్నై,ఏప్రిల్20(ఆర్ఎన్ఎ): తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారి ప్రధాన పార్టీలతో తలబడుతున్న టీవీకే చీఫ్ విజయ్‌కు మద్రాసు హైకోర్టు షాక్ ఇచ్చింది. అసెంబ్లీ ఎన్నికల కోసం పెరంబూరు, తిరుచ్చి తూర్పు నియోజకవర్గాల్లో విజయ్ దాఖలు చేసిన అఫిడవిట్లతో వ్యత్యాసాలు ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై విజయ్‌కు నోటీసులు జారీ చేసింది. ఆయనతో పాటు ఐటీ ఇన్వెస్టిగేషన్ డెరెక్టర్ జనరల్, ఈసీఐ, పెరంబూరు, తిరుచ్చి (ఈస్ట్) రిటర్నింగ్ అధికారులకు నోటీసులు ఇచ్చింది. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది. రెండు నియోజకవర్గాల్లోనూ పోటీ చేసేందుకు విజయ్ సమర్పించిన అఫిడవిట్లలో వ్యత్యాసాలు ఉన్నాయని చెన్నైకి చెందిన వి.విఘ్నేశ్ పిటిషన్ వేశారు. రెండు అఫిడవిట్ల మధ్య రూ.105 కోట్ల భారీ వ్యత్యాసంపై ఆదాయం పన్ను శాఖ దర్యాప్తు చేయాలని పిటిషనర్ కోరారు. పిటిషన్‌పై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎస్ఏ ధర్మాధికారి, జస్టిస్ జి అరుళ్ మురుగన్‌తో కూడిన ధర్మాసనం సోమవారంనాడు విచారణ జరిపింది.

# డ్రైనేజీ వ్యవస్థల్లో వృద్ధి చెందుతున్న సూపర్ బగ్స్.. ఏంటివి.. వీటితో వచ్చే ప్రమాదం ఏమిటి..?



భారతదేశంలోని పట్టణాల్లో ఉన్న డ్రైనేజ్ వ్యవస్థలు ప్రపంచంలో పెరుగుతున్న పెద్ద ఆరోగ్య సమస్య అయిన యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ (AMR) ను పెంచుతున్నాయని కొత్త పరిశోధనలు చెబుతున్నాయి. తాజా అధ్యయనం ప్రకారం, భారత నగరాల డ్రైనేజీల్లో ప్రవహించే మురుగునీటిలో బ్యాక్టీరియా, యాంటీబయోటిక్ అవశేషాలు, రెసిస్టెన్స్ జీన్లు కలిసిన సంక్లిష్ట మిశ్రమం ఉంది. ఇవి కలిసి మందులకు పనిచేయని సూపర్‌బగ్స్ తయారయ్యేందుకు అనుకూల పరిస్థితులను సృష్టిస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఈ అధ్యయనాన్ని BRIC-ట్రాన్స్‌లేషనల్ హెల్త్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ (THSTI), కేంబ్రిడ్జ్ యూనివర్సిటీ, కోల్‌కతా యూనివర్సిటీ, NIPER గువాహటి సంస్థల పరిశోధకులు నిర్వహించారు. ఈ పరిశోధనలో ముఖ్యంగా నగరాల డ్రైనేజీల్లో యాంటీ బయోటిక్ రెసిస్టెన్స్ జీన్లు పెద్ద సంఖ్యలో ఉన్నాయని, అలాగే హాస్పిటల్ ఇన్ఫెక్షన్లకు కారణమయ్యే బ్యాక్టీరియాకు దగ్గరగా ఉండే సూక్ష్మజీవులు కూడా ఉన్నాయని తేలింది. నిపుణుల ప్రకారం, ఇది యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్‌కు పర్యావరణం కూడా పెద్ద కారణమవుతుందని చూపిస్తోంది. హాస్పిటల్స్, ఇళ్లలో, వ్యవసాయంలో, ఔషధ తయారీ పరిశ్రమల్లో ఉపయోగించే యాంటీ బయోటిక్స్ చివరికి మానవ మలమూత్రం లేదా శుద్ధి చేయని వ్యర్థాల ద్వారా డ్రైనేజీల్లోకి చేరుతాయి. ఈ కలుషిత వాతావరణంలో బ్యాక్టీరియా తక్కువ మోతాదులో మందులకు పదే పదే గురవుతూ, వాటికి ప్రతిఘటన కలిగేలా మార్పులు చెందుతాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థలు ఇప్పటికే AMR ను ఆధునిక వైద్యానికి పెద్ద ప్రమాదంగా గుర్తించాయి. అలాంటి పరిస్థితుల్లో పట్టణ మురుగునీరు సూపర్‌బగ్స్ పెరిగే కేంద్రంగా మారుతున్నదనే విషయం ప్రజారోగ్యానికి ఆందోళన కలిగిస్తోంది.

### యాంటీ బయోటిక్ రెసిస్టెన్స్ అంటే..

ఇక బ్యాక్టీరియా మందులు చంపలేని విధంగా మార్పులు చెందితే దానిని యాంటీ బయోటిక్ రెసిస్టెన్స్ అంటారు. ఇలాంటి బ్యాక్టీరియాను సాధారణంగా సూపర్‌బగ్స్ అని పిలుస్తారు, ఎందుకంటే వీటి వల్ల వచ్చే ఇన్ఫెక్షన్లకు చికిత్స చేయడం చాలా కష్టంగా ఉంటుంది. ఉదాహరణకు NDM-1 (New Delhi metallo-beta-lactamase-1) అనే జీన్ కలిగిన బ్యాక్టీరియా. ఈ జీన్ ఉన్న సూక్ష్మజీవులు కార్బపెనెమ్స్ వంటి బలమైన యాంటీ బయోటిక్స్‌కి కూడా ప్రతిఘటన చూపుతాయి. ఇవి సాధారణంగా తీవ్రమైన ఇన్ఫెక్షన్లకు చివరి దశ చికిత్సగా ఉపయోగించే మందులు. ఈ సూపర్‌బగ్స్ కారణంగా హాస్పిటల్‌లో ఎక్కువ రోజులు ఉండాల్సి రావచ్చు. చికిత్స ఖర్చులు కూడా పెరుగుతాయి. మరణాల ప్రమాదం కూడా ఎక్కువయ్యే అవకాశం ఉంది. ప్రపంచ ఆరోగ్య అంచనాల ప్రకారం, యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ ఇప్పటికే ప్రతి సంవత్సరం లక్షలాది మరణాలకు కారణమవుతోంది.

### డ్రైనేజీలు బ్యాక్టీరియా రెసిస్టెన్స్‌కు అనుకూలం..

పరిశోధకుల ప్రకారం, భారత నగరాల డ్రైనేజీలు బ్యాక్టీరియా రెసిస్టెన్స్ పెరగడానికి అనుకూలమైన వాతావరణంగా ఉన్నాయి. శుద్ధి చేయని గృహ మురుగునీరు, యాంటీ బయోటిక్ అవశేషాలు ఉన్న హాస్పిటల్ వ్యర్థాలు, ఔషధ తయారీ పరిశ్రమల వ్యర్థాలు, వ్యవసాయ నీటి ప్రవాహం, పారిశ్రామిక రసాయనాలు వంటి పదార్థాలు కలిసి మురుగునీటిలో బ్యాక్టీరియాను తక్కువ మోతాదులో యాంటీ బయోటిక్స్‌కు గురి చేస్తాయి. ఇది బ్యాక్టీరియాను చంపకుండా, వాటిని మందులకు తట్టుకునేలా పరిణామం చెందేలా చేస్తుంది. ఈ కారణం వల్లనే శాస్త్రవేత్తలు మురుగునీటి వాతావరణాన్ని జెనెటిక్ ప్లేగ్రౌండ్ అని పిలుస్తున్నారు. ఎందుకంటే అక్కడ ఉన్న బ్యాక్టీరియా హారిజాంటల్ జీన్ ట్రాన్స్‌ఫర్ అనే ప్రక్రియ ద్వారా ఒకదానితో ఒకటి రెసిస్టెన్స్ జీన్లు పంచుకుంటాయి. ఈ పరిశోధనలో 170కి పైగా యాంటీ బయోటిక్ రెసిస్టెన్స్ జీన్లు గుర్తించబడ్డాయి. వీటిలో చాలా వరకు హాస్పిటల్ ఇన్ఫెక్షన్లకు కారణమయ్యే పాథోజెన్స్‌తో సంబంధం ఉన్నవే.

### 89 రకాల పాథోజెన్స్ రెసిస్టెన్స్ జీన్స్..

భారతదేశంలోని పలు నగరాల్లో కూడా ఈ సమస్యకు ఆధారాలు లభించాయి. హైదరాబాద్‌లో చేసిన ఒక అధ్యయనం ప్రకారం ఓపెన్ డ్రైన్స్, నదులు, సరస్సుల్లో 89 రకాల పాథోజెన్స్ రెసిస్టెన్స్ జీన్లతో గుర్తించబడ్డాయి. ఇవి గృహాలు, వ్యవసాయం, హాస్పిటల్స్ నుంచి వచ్చే శుద్ధి చేయని మురుగునీటి కారణంగా మనుషులు, జంతువులు, పర్యావరణ సూక్ష్మజీవులు కలిసిపోతున్నాయని తెలియజేస్తుంది. అలాగే ఉత్తరాఖండ్‌లోని పట్టణ డ్రైనేజీల్లో కూడా యాంటీ బయోటిక్ రెసిస్టెంట్ బ్యాక్టీరియా పెద్ద సంఖ్యలో ఉన్నట్లు పరిశోధనలు తెలిపాయి. ఈ సూక్ష్మజీవులు చివరికి నేల, భూగర్భ జలం, ఆహార వ్యవస్థలోకి చేరే ప్రమాదం ఉందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు.


### నిరంతర చక్రంలా..

అలాగే ఈ పరిశోధన ఒక ముఖ్యమైన విషయాన్ని కూడా చూపిస్తోంది. యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ కేవలం హాస్పిటల్ సమస్య మాత్రమే కాదు, ఇది పర్యావరణ సమస్య కూడా. భారతదేశంలో చాలా ప్రాంతాల్లో సరైన పారిశుద్ధ్య వ్యవస్థలు లేవు. మురుగునీటి శుద్ధి తగినంతగా జరగదు. దీంతో శుద్ధి చేయని మురుగునీరు నదులు, నీటి వనరుల్లోకి చేరుతుంది. ఈ నీటిని వ్యవసాయం, తాగునీరు, వినోద కార్యక్రమాలు వంటి పనుల కోసం ఉపయోగించే అవకాశం ఉంది. దీంతో మనుషుల్లోకి రెసిస్టెంట్ బ్యాక్టీరియా చేరే ప్రమాదం పెరుగుతుంది. అదే విధంగా యాంటీ బయోటిక్ రెసిస్టెన్స్ అనే ఈ సమస్య ఒక చక్రంలా కొనసాగుతుంది. ఆరోగ్య సంరక్షణ లేదా వ్యవసాయంలో యాంటీబయోటిక్స్ ను వాడుతారు. దీంతో మందుల అవశేషాలు మురుగునీటిలోకి చేరుతాయి. డ్రైనేజీల్లో బ్యాక్టీరియా రెసిస్టెంట్ అభివృద్ధి చెందుతుంది. ఈ బ్యాక్టీరియా తిరిగి మనుషులలోకి చేరుతాయి. ఈ చక్రాన్ని విరమించడానికి మెరుగైన పర్యవేక్షణ, వ్యర్థ నిర్వహణ అవసరమని నిపుణులు తెలియజేస్తున్నారు.

### అనేక రకాలుగా చర్యలు చేపట్టాల్సిందే..

ప్రజారోగ్య నిపుణులు వన్ హెల్త్ విధానం అవసరమని చెబుతున్నారు. ఇది మనుషులు, జంతువులు, పర్యావరణ ఆరోగ్యాన్ని కలిపి చూసేటువంటి ఒక విధానం. వేస్ట్‌వాటర్ ట్రీట్‌మెంట్ సదుపాయాలను పెంచాలి. AMR జీన్లను గుర్తించడానికి మురుగునీటిని పరిశీలించడం ముందస్తు హెచ్చరికగా ఉపయోగపడుతుంది. హెల్త్‌కేర్, వ్యవసాయంలో అవసరం లేని యాంటీ బయోటిక్ వినియోగాన్ని తగ్గించాలి. ఫార్మాసూటికల్, హాస్పిటల్ వ్యర్థాలను నియంత్రించడం వంటి ముఖ్యమైన చర్యలను నివారణ మార్గాలుగా నిపుణులు సూచిస్తున్నారు. భారతదేశంలోని పట్టణ డ్రైనేజీలు సూపర్‌బగ్స్ తయారయ్యే ప్రయోగశాలలుగా మారుతున్నాయనే విషయాన్ని ఈ పరిశోధన స్పష్టం చేసింది. డ్రగ్-రెసిస్టెంట్ ఇన్ఫెక్షన్లపై పోరాటం కేవలం హాస్పిటల్స్‌లోనే కాదు, పర్యావరణంలో కూడా జరగాల్సిన అవసరం ఉందని తాజా అధ్యయనం చెబుతోంది. శుద్ధి చేయని మురుగునీరు, యాంటీ బయోటిక్ అవశేషాలు, తగిన పారిశుద్ధ్య వ్యవస్థల లేమి వల్ల బ్యాక్టీరియా ఆధునిక వైద్యం కంటే వేగంగా పరిణామం చెందే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కనుక ఈ సమస్యలను త్వరగా ఎదుర్కోవడం ద్వారా భవిష్యత్తులో చికిత్స చేయలేని ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గించవచ్చు.

# ప్రపంచవ్యాప్తంగా అధికమవుతున్న స్లీప్ డైవోర్స్ ట్రెండ్.. ఇంతకీ ఏంటిది..?



ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా స్లీప్ డైవోర్స్ అనే కొత్త రిలేషన్‌షిప్ ట్రెండ్ గురించి ఎక్కువగా చర్చ జరుగుతోంది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఈ ట్రెండ్ లో భారతదేశం ముందంజలో ఉందని కొన్ని నివేదికలు చెబుతున్నాయి. స్లీప్ డైవోర్స్ అంటే దంపతులు ప్రతిరోజూ ఒకే బెడ్ లో నిద్రపోవడం కాకుండా మంచి నిద్ర కోసం వేరువేరు పడకల్లో లేదా వేరే గదుల్లో నిద్రపోవడం. తాజా సర్వేల ప్రకారం భారతదేశంలోని దంపతుల్లో సగానికి పైగా వేరు వేరుగా నిద్రపోతున్నారని నివేదికలు తెలియజేస్తున్నాయి. దీనికి అనేక కారణాలు ఉన్నాయని నిపుణులు తెలియజేస్తున్నారు. గురక, వేర్వేరు నిద్ర సమయాలు, ఉద్యోగ ఒత్తిడి, జీవనశైలిలో తేడాల కారణంగా ఇలా వేరుగా నిద్రపోతున్నారని తెలుస్తోంది. స్లీప్ డైవోర్స్ అనే పదం భయపెట్టేలా అనిపించినా దాని అర్థం బంధం చెడిపోతుందని కాదని నిపుణులు చెబుతున్నారు.

### నిద్ర నాణ్యతలో మెరుగుదల..

మంచి నిద్ర కోసం ఉద్దేశపూర్వకంగా వేరే వేరే పడకల్లో లేదా గదుల్లో నిద్రపోతారని ఇది శాశ్వతం కాదని కొందరు వర్క్ డేస్ లో వేరుగా నిద్రపోయినా వీకెండ్స్ కలిసి నిద్రపోతారని, నిద్ర ఆరోగ్యంపై అవగాహన పెరుగుతున్న కొద్దీ ఈ విధానం కూడా ప్రపంచ వ్యాప్తంగా సాధారణంగా మారుతోందని నిపుణులు చెబుతున్నారు. అలాగే దంపతులు వేరుగా నిద్రపోవడానికి గల ప్రధాన కారణాలను కూడా నిద్ర నిపుణులు తెలియజేస్తున్నారు. గురక, స్లీప్ అప్నియా కారణంగా ఒకరి నిద్ర మరొకరికి భంగం కలిగిస్తుంది. దీని వల్ల దీర్ఘకాలిక నిద్రలేమి సమస్యలు వస్తాయి. అలాగే షిఫ్ట్ ఉద్యోగాలు, స్క్రీన్ వినియోగం, తెల్లవారు జామున త్వరగా లేవాల్సి రావడం వంటివి భాగస్వామి నిద్రను ప్రభావితం చేస్తాయి. అలాగే దంపతుల మధ్య తరచూ గది ఉష్ణోగ్రత, లైటింగ్ వంటి విషయాల్లో అభిప్రాయ భేదాలు వస్తూ ఉంటాయి. ఇవి కూడా నిద్రపై ప్రభావం చూపుతాయి. అదే విధంగా దీర్ఘకాలిక పని గంటలు, పిల్లల సంరక్షణ వంటి అంశాలు కూడా నిద్రపోవడాన్ని కష్టతరం చేస్తాయి. ఈ కారణాల వల్ల వేరుగా నిద్రపోవడం వల్ల తమ నిద్ర నాణ్యత మెరుగుపడుతుందని చాలా మంది చెబుతున్నారు.

### మంచి బంధాలు కూడా ముఖ్యమే..

కొన్ని అధ్యయనాల ప్రకారం వేరుగా నిద్రపోయిన జంటల్లో సగానికి పైగా వారు ఎక్కువ సమయం, మంచి నిద్రను సొంతం చేసుకున్నారని తేలింది. నిద్రలేమి కారణంగా మానసిక ఆరోగ్యంతోపాటు శారీరక ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. నిద్రలేమి కారణంగా హృదయ సంబంధిత వ్యాధులు, ఊబకాయం, మధుమేహం, ఒత్తిడి వంటి సమస్యలు ఎక్కువగా వస్తూ ఉంటాయి. ఇవి సంబంధాలపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయి. దీని వల్ల దంపతులు ఎక్కువగా గొడవ పడే అవకాశం ఉంటుంది. స్లీప్ డైవోర్స్ మంచిదే అయినప్పటికీ ఇది అందరికీ సరిపోదని కూడా నిపుణులు చెబుతున్నారు. వేరుగా నిద్రపోవడం వల్ల కొందరిలో ఒంటరితనం పెరుగుతుంది.

భావోద్వేగ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కౌగిలించుకోవడం, పడుకునే ముందు మాట్లాడుకోవడం వంటి విషయాలు కూడా జంటల మధ్య అనుబంధాన్ని పెంచుతాయి. స్లీప్ డైవోర్స్ పెరుగుతున్న ఆధునిక ట్రెండే అయినప్పటికీ అంతిమంగా ఆరోగ్యకరమైన నిద్రతో పాటు ఆరోగ్యకరమైన సంబంధాన్ని కూడా నిలబెట్టుకోవడం మంచిదని నిద్ర నిపుణులు తెలియజేస్తున్నారు.

## కళ్లలో తరచూ ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా.. అయితే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకండి..



కంటిలోని తెల్లని భాగంలో ఒక్కోసారి అకస్మాత్తుగా ఎర్రనిమచ్చ కనిపిస్తుంది. దీనిని చూడగానే చాలా మంది భయపడతారు. ఇది పెద్ద కంటి సమస్యలాగా కనిపిస్తుంది కానీ అన్ని సందర్భాల్లో ఇది ప్రమాదం కాదు. ఈ పరిస్థితిని సబ్ కంజంక్టైవల్ హేమరేజ్ అని అంటారు. ఇందులో ట్రామాటిక్, స్పాంటేనియస్ లేదా నాన్ ట్రామాటిక్ సబ్ కంజంక్టైవల్ హేమరేజ్ అని రెండు రకాలుగా ప్రధానంగా ఉంటాయి. కంటికి గాయం కావడం వల్ల, కళ్లను బలంగా రుద్దడం వల్ల, కంటి శస్త్ర చికిత్స, కాంటాక్ట్ లెన్స్ వాడకం వల్ల ట్రామాటిక్ సబ్ కంజంక్టైవల్ హేమరేజ్ వస్తుంది. ఇక స్పాంటేనియస్ సబ్ కంజంక్టైవల్ హేమరేజ్ మాత్రం ఎలాంటి గాయం లేకుండానే వస్తుంది. బలంగా దగ్గడం, తుమ్మడం, వాంతులు వంటి వాటితో పాటు హైబీపీ, డయాబెటిస్ లేదా రక్త సంబంధిత సమస్యలు ఉన్న వారిలో ఎక్కువగా వస్తుంది.


### కారణాలు ఇవే..

బయటకు కనిపించే కంటి తెల్లభాగాన్ని స్క్లెరా అంటారు. దీనిపై కంజంక్టైవా అనే పలుచని పొర ఉంటుంది. ఈ పొరలో చాలా చిన్న రక్తనాళాలు ఉంటాయి. ఈ రక్తనాళాల్లో ఒకటి పగిలితే రక్తం కంజంక్టైవా కింద చేరి ఉంటుంది. రక్తం అక్కడే నిలిచి పోవడం వల్ల కంటిలో ఎర్రటి మచ్చలా కనిపిస్తుంది. ఇది చూపును ప్రభావితం చేయదు. ఇన్ఫెక్షన్ లేదా వాపు వంటి సమస్యలు కూడా రావు. బలంగా దగ్గడం, తుమ్మడం, వంగి పని చేయడం, తలకిందులుగా నిలబడడం వంటి వాటితో పాటు అస్పిరిన్, వార్ఫరిన్, హెపారిన్ వంటి మందులు కూడా దీనికి కారణం అవుతాయి. కొన్ని సార్లు ఎటువంటి కారణం లేకుండా కూడా ఈ సమస్య తలెత్తుతుంది. అలాగే ఈ సమస్య 1 నుండి 2 వారాల్లో దానంతట అదే స్వయంగా తగ్గుతుంది. రక్తం కరిగి తిరిగి శరీరం గ్రహించేటప్పుడు ఎర్రటి రంగు, పసుపు లేదా గోధుమ రంగులోకి మారి పూర్తిగా నయం అవుతుంది. ఈ సమస్య ఎటువంటి లక్షణాలను చూపించదు, కొంచెం ఇబ్బందిగా ఉంటే ఆర్టిఫిషియల్ టియర్స్ వాడితే ఉపశమనం కలుగుతుంది. సాధారణంగా ప్రత్యేక చికిత్స అంటూ అవసరం ఉండదని వైద్యులు చెబుతున్నారు. ఈ సమస్య ప్రమాదకరం కానప్పటికీ కొన్ని పరిస్థితుల్లో మాత్రం వైద్యుడిని సంప్రదించాల్సి ఉంటుంది.

### తరచూ వస్తుంటే జాగ్రత్త..

ఎర్రటి మచ్చ పదే పదే రావడం, కంటిలో నొప్పి, చూపు మసకబారడం, కంటిచుట్టూ వాపు, కంటి గాయం అయిన తరువాత ఎర్రటి మచ్చ కనిపించడం వంటి పరిస్థితుల్లో మాత్రం తప్పకుండా వైద్యుడిని సంప్రదించాలి. అలాగే ఈ సమస్యను పూర్తిగా నివారించలేరు. కానీ కొన్ని అలవాట్లు ప్రమాదాన్ని తగ్గిస్తాయని చెప్పవచ్చు. కళ్లను బలంగా రుద్దడం వంటివి చేయకూడదు. అలర్జీలను నియంత్రించాలి. దీని వల్ల గట్టిగా తుమ్మడాన్ని తగ్గించవచ్చు. బీపీ నియంత్రణలో ఉండేలా చూసుకోవాలి. ఆటలు ఆడే సమయంలో కళ్లకు రక్షణగా కళ్లజోడును ధరించాలి. రక్తాన్ని పలుచగా చేసే మందులు వాడే వారు తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. కంటిలో ఆకస్మాత్తుగా కనిపించే ఈ ఎర్రటి మచ్చ చాలా సందర్భాల్లో ప్రమాదం కాదు. ఇది చిన్న రక్తనాళం పగిలి ఏర్పడే సబ్ కంజంక్టైవల్ హేమరేజ్ మాత్రమే అని సాధారణంగా దానంతట అదే తగ్గిపోతుందని వైద్యులు చెబుతున్నారు. అయితే ఈ సమస్య పదే పదే రావడంతో పాటు నొప్పి, చూపులో మార్పులు వంటి లక్షణాలు కనిపిస్తే మాత్రం వైద్యుడిని సంప్రదించి తగిన చికిత్స తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## కాస్త చల్లబడండి




శీతాకాలం ముగిసింది. ఎండాకాలం మొదలైంది. వాతావరణం మారినప్పుడు శరీర అంతర్గత వ్యవస్థలు బాహ్య వాతావరణానికి అనుగుణంగా మారడానికి ప్రయత్నిస్తాయి. శీతాకాలం నుంచి వేసవికి మారినప్పుడు కొందరికి ఇమ్యూనిటీ పవర్ తగ్గడంతో రోగాల బారిన పడతారు. ముఖ్యంగా జలుబు, దగ్గు, జ్వరం వస్తాయి. ఈ సమస్యల నుంచి శరీరాన్ని కాపాడుకునేందుకు మారుతున్న సీజన్‌కి తగ్గట్టు రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి ఆహారం, హైడ్రేషన్‌పై దృష్టి పెట్టాలి. వాతావరణంలో అధిక ఉష్ణోగ్రతల వల్ల వడదెబ్బ, డీహైడ్రేషన్ బారినపడతారు. వాతావరణ ఉష్ణోగ్రతలు వేగంగా పెరిగినప్పుడు శరీర రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. అందుకే వేసవిలో ఫుడ్ పాయిజనింగ్, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు వస్తుంటాయి. కాబట్టి ఈ కాలంలో రోగనిరోధక శక్తి పెంచుకోవడానికి కొన్ని చిటాలు పాటిస్తే సరిపోతుంది. ఉసిరి, నిమ్మ, నారింజ వంటి సిట్రస్ జాతి పండ్లు ఎక్కువగా తీసుకోవాలి. అలాగే జామపండ్లు ఎక్కువగా తినాలి. వైరస్ నుంచి బయటపడేందుకు జింక్ ఉన్న బాదం పప్పు, జీడిపప్పు, గుమ్మడి గింజలు, వాల్ నట్స్ తీసుకోవాలి. ఇక శరీర బలం కోసం పప్పులు, గుడ్లు, పనీర్ వంటి ప్రొటీన్లు అధికంగా ఉండేవాటిని ఆశ్రయించాలి. పెరుగు లేదా పులియబెట్టిన ఆహారం తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి పొట్ట ఆరోగ్యంగా ఉంటుంది. వేసవికాలంలో చెమట ఎకువగా పడుతుంది. ఇది డీహైడ్రేషన్, తకువ రక్తపోటు, అలసట, తలనొప్పి, వడదెబ్బకు దారితీస్తుంది. ఈ సమస్యలు రాకుండా నీరు తాగడం చాలా ముఖ్యం. రోజులో కనీసం 3-4 లీటర్ల నీరు తాగాలి. కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, మామిడి పన్నా, మజ్జిగ వంటి సహజ పానీయాలు తాగితే మంచి ఫలితాలు ఉంటాయి. ఖాళీ కడుపుతో చల్లని నీరు తాగితే గొంతు నొప్పి రావొచ్చు. కాబట్టి, గోరువెచ్చని నీరు తాగడం మంచిది. మీతో పాటే ఒక వాటర్ బాటిల్ ఉంచుకోండి.

## పెద్దిలో స్పెషల్ సాంగ్ కోసం సంయుక్త మీనన్




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'పెద్ది'. ఈ సినిమా అనౌన్స్ చేసినప్పటి నుండి దీనిపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. తాజాగా ఈ సినిమా గురించి ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో ఒక ప్రత్యేక గీతం కోసం 'గోల్డెన్ లెగ్' సంయుక్త మీనన్‌ను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. రామ్ చరణ్ సినిమాల్లో పాటలు, ముఖ్యంగా మాస్ సాంగ్స్ ఏ రేంజ్‌లో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. 'పెద్ది' కోసం ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అదిరిపోయే ట్యూన్ సిద్ధం చేశారని సమాచారం. ఈ మాస్ నంబర్‌లో రామ్ చరణ్ సరసన సంయుక్త మీనన్ ఆడిపాడనుందనే వార్త ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ అయ్యింది. సంయుక్త తొలిసారిగా అఖండ 2 లో బాలయ్య సరసన జాజికాయ అనే స్పెషల్ సాంగ్ లో నటించి మెప్పించింది. ఇప్పుడు మరోసారి స్పెషల్ సాంగ్‌లో మెగా హీరోతో స్క్రీన్ షేర్ చేసుకోవడం విశేషం. అయితే ఈ స్పెషల్ సాంగ్ లో చరణ్ సరసన మానస వారణాసి, మృణాల్ ఠాకూర్, పూజాహెగ్డే వంటి భామల పేర్లు వినిపించాయి కానీ చివరికి సంయుక్తకు డైరెక్టర్ బుచ్చిబాబు గ్రీన్ సిగ్నల్ ఇసినట్టు తెలుస్తోంది. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ డ్రామాగా 'పెద్ది' రూపొందుతోంది. ఇందులో రామ్ చరణ్ మునుపెన్నడూ లేని విధంగా ఒక కొత్త లుక్‌లో కనిపించబోతున్నారు. ఇప్పటికే జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఇప్పుడు సంయుక్త మీనన్ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలవనుంది. ఈ స్పెషల్ సాంగ్ సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని, బాక్సాఫీస్ వద్ద రికార్డులు తిరగరాయడం ఖాయమని ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు.

## పెద్ద మనసు చాటుకున్న చిరంజీవి



ప్రముఖ నటుడు చిరంజీవి మరోసారి పెద్ద మనసు చాటుకున్నారు. ఆపదలో ఉన్న తన సిబ్బందిని ఆర్థిక సాయంతో ఆదుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి నేనున్నానంటూ భరోసా ఇచ్చారు. మేకప్ ఆర్టిస్ట్ శివనాథ్ హార్ట్ సర్జరీ కోసం రూ. 10.5 లక్షలు, మాజీ మేనేజర్ నరసయ్య సతీమణి బైపాస్ సర్జరీకి రూ. 9.5 లక్షలు అందజేశారు. సాయం చేయడమే కాదు శస్త్ర చికిత్సల ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించి, ఆ కుటుంబాలకు అండగా నిలిచారు.

## యూత్ మూవీకి రిషబ్ శెట్టి ఫిదా



ఇటీవల విడుదలై మంచి ఆదరణ సొంతం చేసుకుంటోంది 'యూత్' మూవీ. ఇప్పటికే దీనిపై ఎంతోమంది సెలబ్రిటీలు ప్రశంసలు కురిపించగా.. తాజాగా రిషబ్‌శెట్టి కూడా దీనికి ఫిదా అయ్యారు. ఎక్స్ వేదికగా దీనిపై పోస్ట్ పెట్టారు. చాలాకాలం తర్వాత, ఒక సినిమా చూస్తున్నంతసేపు నేను నవ్వుతూనే ఉన్నాను. 'యూత్' సినిమాలో ఎన్నో భావోద్వేగాలున్నాయి. తల్లిదండ్రులకు ఇచ్చిన గొప్ప బహుమతి 'యూత్'. తెరపై నటీనటులంతా చాలా సహజంగా కనిపించారని రిషబ్ అన్నారు. దర్శకుడి గురించి ప్రత్యేకంగా ప్రస్తావించిన రిషబ్ (ఖీతిబరజీశి ÷ూరiబిబా).. సినిమా రంగానికి కెన్ కరుణాస్ ఒక గొప్ప ఆస్తి అని పేర్కొన్నారు. 'యూత్' కథేంటంటే..: మధ్యతరగతి కుటుంబానికి చెందిన టీనేజర్ ప్రవీణ్ (కెన్ కరుణాస్). అతడి అల్లరి పనుల వల్ల స్కూల్‌లో ఏ అమ్మాయీ తనవైపు కన్నెత్తి కూడా చూడదు. కానీ, ప్రవీణ్ మాత్రం తన స్కూల్ లైఫ్ పూర్తయ్యేలోపు ప్రేమించాలన్న లక్ష్యంతో ప్రయత్నాలు చేస్తుంటాడు. ఈ క్రమంలోనే గంగవల్లి (అనీషా అనిల్ కుమార్), ప్రేషిక (మీనాక్షి దినేష్), సోనాల్ (ప్రియాన్షీ యాదవ్) తన జీవితంలోకి వస్తారు. మరి ఆ ముగ్గురి వల్ల ప్రవీణ్ జీవితం ఎలాంటి మలుపులు తిరిగింది? ప్రేమ, బ్రేకప్, అవమానాలు లాంటి అనుభవాలతో అతడు నేర్చుకున్న జీవిత పాఠమేంటి? ఈ ప్రయాణంలో తన తల్లిదండ్రులు ఉన్నికృష్ణన్ (సూరజ్ వెంజరమూడు), సరోజ (దేవదర్శిని) పాత్రలకి ఉన్న ప్రాధాన్యం ఏంటి? వారి కలల్ని హీరో నెరవేర్చాడా? అన్నది మిగిలిన కథ.

# వచ్చేయేడు స్టార్ హీరోల సందడి




### భారీ బడ్జెట్‌తో వస్తున్న ప్రముఖ హీరోల మూవీస్

తెలుగు చలనచిత్ర పరిశ్రమకే కాదు.. ఇండియన్ సినిమా హిస్టరీలో 2027 సంవత్సరం ఒక మైలురాయిగా నిలవబోతోంది. స్టార్ హీరోలందరూ గ్లోబల్ మార్కెట్‌ను లక్ష్యంగా చేసుకుని భారీ బడ్జెట్ చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఇండియన్ సినిమా స్థాయిని పెంచేలా, మునుపెన్నడూ లేని విధంగా ఈ క్రేజీ ప్రాజెక్టులు విడుదల కానున్నాయి. ప్రభాస్, మహేష్ బాబు, ఎన్టీఆర్, అల్లు అర్జున్ భారీ సినిమాలు బ్యాక్ టు బ్యాక్ విడుదల కాబోతున్నాయి. ప్రభాస్, సందీప్ రెడ్డి వంగ కలయికలో రాబోతున్న 'స్పిరిట్' మూవీ 2027 మార్చి 5న విడుదల కానుండగా.. ఈ పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామా బాక్సాఫీస్ విధ్వంసం సృష్టిస్తుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ఇందులో ప్రభాస్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతున్నాడు. ఇక దర్శక దిగ్గజం రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్‌లో రాబోతున్న భారీ ప్రాజెక్ట్ 'వారణాసి' ఏప్రిల్ 7న రిలీజ్ కానుండగా, భారతీయ సినిమాకు హాలీవుడ్ స్థాయిలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతుందనే అంచనాలున్నాయి. ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రాబోతున్న డ్రాగన్ కూడా వచ్చే ఏడాదిలోనే రిలీజ్‌కు సన్నాహాలు చేస్తున్నారు. 2027 ద్వితీయార్థంలో ఈ హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ విడుదల కానుందని తెలుస్తోంది.






ఇక పుష్ప తర్వాత ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, మాస్ డైరెక్టర్ అట్లీతో చేస్తున్న సైన్స్ ఫిక్షన్ ఫిల్మ్ 'రాకా' కూడా నెక్స్ట్ ఇయర్ ఎండింగ్‌లో రిలీజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ సినిమాలో బన్నీ సరికొత్త అవతారంలో కనిపించబోతుండగా.. బాక్సాఫీస్ షేక్ అవడం గ్యారెంటీ అనే హైప్ ఉంది. మొత్తంగా.. వచ్చే ఏడాదిలో ఈ నలుగురు హీరోలు వెయ్యి కోట్ల సినిమాలు ఇవ్వడానికి సిద్ధమవుతున్నారు. ఖచ్చితంగా ఈ సినిమాలతో తెలుగు సినిమా స్థాయి మరింత పెరగడం ఖాయం.

# బాబూ మోహన్‌కు రేలంగి అవార్డు



హాస్యనటచక్రవర్తి పద్మశ్రీ రేలంగి అవార్డును నటుడు డా.బాబుమోహన్ అందుకున్నారు. 41ఏండ్ల నటజీవితాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా తెలుగు ఫిల్మ్ టెలివిజన్ వెల్ఫేర్ ఫార్మ్ అండ్ భారత్ కల్చరల్ అకాడమీ సంస్థ ఆయనకు ఈ అవార్డును అందజేసింది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాతల మండలి కార్యదర్శి టి.ప్రసన్నకుమార్, నాగబాల సురేశ్, నటుడు రాంకీ, 30ఇయర్స్ పృథ్వీరాజ్ తదితరులు అతిథులుగా పాల్గొని తెలుగు సినిమాకు బాబుమోహన్ చేసిన సేవలను కొనియాడారు. ఆయనతో తమ అనుభవాలను గుర్తుచేసుకున్నారు. బాబుమోహన్ మాట్లాడుతూ 'రేలంగి అవార్డు అందుకోవడం ఆనందంగా ఉంది. ఈ 41ఏండ్ల నట జీవితంలో నన్ను పోత్సహించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలుపుతున్నాను. అవార్డుల కంటే ప్రజల ఆశీస్సులే గొప్ప దీవెన. ఇక 'పద్మ' అవార్డు వస్తే సంతోషం. రాకపోయినా ఫర్వాలేదు' అని బాబుమోహన్ అన్నారు.

# హోంబలే నుంచి మహావతార్ పరశురామ్



కేజీఎఫ్, కాంతారా, సలార్, మహావతార్ నరసింహ.. ఇలా వరుస బ్లాక్‌బాస్టర్స్‌తో సినిమా స్థాయిని పెంచిన నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ నుంచి రాబోతున్న మరో యానిమేటెడ్ దృశ్యకావ్యం 'మహావతార్ పరశురామ్' రాబోతోంది. పరశురామ జయంతి సందర్భంగా 'మహావతార్' సినిమాటిక్ యూనివర్స్‌ని ప్రజెంట్ చేస్తూ ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ని, గ్లింప్స్‌ని ఆదివారం మేకర్స్ విడుదల చేశారు. గొడ్డలి చేతబట్టి నరమేధాన్ని సృష్టిస్తున్న పరశురాముడ్ని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. పరశురాముడి ముఖాన్ని చూపించకుండా, ఆయన చేతిలో రక్తంతో తడిసిన పరశును(గొడ్డలి), రక్తంతో తడిచి ముద్దయిన యుద్ధభూమిని, దూరంగా భీతితో చూస్తున్న సైన్యాన్ని పోస్టర్‌లో చూపిస్తూ కథపై మరింత ఆసక్తిని పెంచారు మేకర్స్. మహావిష్ణు అవతారాల నుంచి స్ఫూర్తి పొందిన ఈ కథ మోడ్రన్ విజువల్ వండర్‌గా, గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌తో అలరిస్తుందని మేకర్స్ చెబుతున్నారు. సామ్ సిఎస్ ఈ చిత్రానికి సంగీత దర్శకుడు.

# అర్ష్‌దీప్ సింగ్‌ను హగ్ చేసుకున్న ప్రీతి జింటా



ఐపీఎల్ 2026 సీజన్లో పంజాబ్ కింగ్స్ జట్టు అద్భుతమైన ప్రదర్శనతో దూసుకుపోతోంది. తాజాగా లక్నో సూపర్ జెయింట్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ విజయం సాధించింది. ఈ విజయం తర్వాత మైదానంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో పంజాబ్ కింగ్స్ స్టార్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్, ఆ జట్టు సహ యజమాని ప్రీతి జింటా మధ్య జరిగిన ఓ ఆత్మీయ సంభాషణకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మ్యాచ్ ముగిసిన వెంటనే మైదానంలో వచ్చిన ప్రీతి జింటా.. తన జట్టు ఆటగాళ్లను అభినందిస్తూ ఉత్సాహపరిచారు. ఈక్రమంలో అర్ష్‌దీప్ సింగ్‌ను చూసిన ప్రీతి.. తన సంతోషాన్ని ఆపుకోలేక అతడిని ఆత్మీయంగా కౌగిలించుకున్నారు. ఈ తరుణంలో అర్ష్ దీప్ సింగ్ ఎగిరి గంతేయడంతో అక్కడ ఉన్న జట్టు సభ్యులతో పాటు ప్రీతి జింటా కూడా ఆశ్చర్యపోయింది. అర్ష్‌దీప్ కూడా తన యజమాని అభినందనలకు ఎంతో ఉత్సాహంగా స్పందించినట్లు తెలుస్తోంది. వీరిద్దరి మధ్య ఉన్న ఈ అనుబంధం, గౌరవం చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ముఖ్యంగా ఈ వీడియోలో పంజాబ్ కింగ్స్ జట్టు సభ్యులందరూ కలిసి విజయాన్ని సెలబ్రేట్ చేసుకోవడం కనిపిస్తోంది. అర్ష్‌దీప్ సింగ్ తనదైన శైలిలో చిందులు వేస్తూ, చేతులెత్తి గెలుపు కేకలు వేస్తూ కెమెరాకు చిక్కాడు. పంజాబ్ జట్టు యాజమాన్యం, ఆటగాళ్ల మధ్య ఉన్న ఈ స్నేహపూర్వక వాతావరణమే వారి విజయాల రహస్యమని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతున్న పంజాబ్ కింగ్స్.. ఇదే ఊపుతో ముందుకు సాగాలని అభిమానులు కోరుకుంటున్నారు. ప్రీతి జింటా తన జట్టుకు అందించే నైతిక మద్దతు, ఆటగాళ్లలో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపుతోందని ఈ వైరల్ వీడియో ద్వారా మరోసారి స్పష్టమైంది.

## తిలక్ సెంచరీతో కుదేలైన గుజరాత్..

# ముంబైకి రెండో విజయం..!

పంతొమ్మిదో సీజన్‌లో ముంబై ఇండియన్స్ రెండో విజయంతో మురిసింది. వరసగా నాలుగు ఓటములనుంచి తేరుకున్న ముంబైకి తిలక్ వర్మ(101 నాటౌట్) సునామీ సెంచరీతో భారీ స్కోరందించగా.. బంతితో అశ్వనీ కుమార్(4-24) గుజరాత్ టైటన్స్ మిడిలార్డర్‌ను కూల్చాడు. ఈ సీజన్‌లో తొలి వికెట్‌తో బుమ్రా(1-15) గుజరాత్ పతనాన్ని మొదలెట్టగా కుర్రాడు అశ్వన్ వికెట్ల వేటతో ముంబైని గెలిపించాడు. 200 పరుగుల ఛేదనలో పరిమితమైన గుజరాత్‌కు సొంత ప్రేక్షకుల సమక్షంలో భారీ ఓటమి చవిచూసింది.




ఐదుసార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్ గెలుపు తోవ తొక్కింది. పంతొమ్మిదో సీజన్‌లో వరస పరాజయాలకు వీడ్కోలు పలుకుతూ అహ్మదాబాద్‌లో గుజరాత్ టైటాన్స్‌ను చిత్తుగా ఓడించింది. ముంబై నిర్దేశించిన 200 పరుగుల భారీ ఛేదనలో తొలి ఓవర్లోనే గుజరాత్ ఓపెనర్ సాయి సుదర్శన్(0) వికెట్ సాధించాడు బుమ్రా(1-15). ఈ సీజన్‌లో అతడికిదే మొదటి వికెట్ కాగా.. ప్రమాదకరమైన బట్లర్(5)ను పాండ్యా బోల్తా కొట్టించాడు. టాపార్డర్ వైఫల్యంతో షాక్ తిన్న గుజరాత్‌ను అశ్వనీ కుమార్ మరింత దెబ్బ తీస్తూ శుభ్‌మన్ గిల్(14)ను వెనక్కి పంపాడు. శాంట్నర్ ఒకే ఓవర్లో సుందర్(26), డేంజరస్ గ్లెన్ ఫిలిప్స్(6) వికెట్లు తీసి గుజరాత్‌ను కష్టాల్లోకి నెట్టాడు. టపటపా ఐదు వికెట్లు పడిన వేళ ఇంప్యాక్ట్ సబ్ రాహుల్ తెవాటియా(8), షారుక్ ఖాన్(17)లు ఆశలు రేపారు. కానీ, తెవాటియాను అప్పై ఒకే ఓవర్లో రషీద్ ఖాన్(4), షారుక్‌లను ఔట్ చేసిన అశ్వనీ కుమార్(4-24) గుజరాత్ ఆశలపై నీళ్లు చల్లాడు. రబడ(12) కాసేపు పోరాడినా సిరాజ్ ఎల్బీగా ఔటవ్వగా గుజరాత్ 100కే కుప్పకూలింది.

**సెంచరీతో గర్జించిన తిలక్**

అహ్మదాబాద్‌లో ముంబై ఇండియన్స్ ఆరంభంలో తడబడినా గొప్పగా పుంజుకుంది. పవర్ ప్లేలోనే రబడ మూడు వికెట్లతో హడలెత్తించినా కుర్రాళ్లు తిలక్ వర్మ(101 నాటౌట్), నమన్ ధిర్(45)లు దంచేశారు. గుజరాత్ బౌలర్ల వ్యూహాలను చిత్తు చేసిన ఈ ద్వయం కీలక భాగస్వామ్యంతో ముంబైని ఆదుకుంది.

**తిలక్ వర్మ(101 నాటౌట్)**

నమన్ టయ్యాక మరింత రెచ్చిపోయిన తిలక్ సూపర్ సెంచరీతో భారీ స్కోరందించాడు. ప్రసిధ్ వేసిన ఆఖరి ఓవర్లో ఫోర్, రెండు సిక్సర్లు బాదిన తెలుగబ్బాయి ఐపీఎల్‌లో శతకం కొట్టేశాడు. ఫలితంగా గుజరాత్ అడ్డాలో ముంబై భారీస్కోర్‌తో సవాల్ విసిరింది.






## శ్రేయస్ అయ్యర్‌కు ప్రమోషన్!



పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌కు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) భారీ ప్రమోషన్ ఇచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ అటు కెప్టెన్‌గా.. ఇటు ఆటగాడిగా అద్భుత ప్రదర్శన కనబరుస్తుండటంతో టీమిండియా టీ20 సారథ్య బాధ్యతలు అప్పగించాలని బీసీసీఐ భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఐపీఎల్ 2026 సీజన్ ముగిసిన వెంటనే టీమిండియా టీ20 సిరీస్ కోసం ఐర్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ పర్యటనకు శ్రేయస్ అయ్యర్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేసే అవకాశాలు ఉన్నట్లు బీసీసీఐ వర్గాలు మీడియాకు తెలిపాయి. మూడు వేర్వేరు ఐపీఎల్ ఫ్రాంచైజీలను ఫైనల్స్‌కు చేర్చిన ఏకైక కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ రికార్డ్ సాధించిన సంగతి తెలిసిందే. కెప్టెన్‌గానే కాకుండా బ్యాటర్‌గానూ అయ్యర్ సత్తా చాటుతున్నాడు. అతని సారథ్యంలో పంజాబ్ కింగ్స్ సరికొత్త చరిత్రను లిఖించింది. ఐపీఎల్ చరిత్రలోనే తొలి 6 మ్యాచ్‌ల్లో ఓటమెరుగని జట్టుగా పంజాబ్ నిలిచింది. ఈ ప్రదర్శన నేపథ్యంలోనే అయ్యర్‌కు టీమిండియా టీ20 కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించాలనే డిమాండ్ సర్వత్రా వ్యక్తమవుతోంది. మరోవైపు ప్రస్తుత టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ గతేడాదిగా పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు. దాంతో అయ్యర్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించాలని అభిమానులతో పాటు మాజీ క్రికెటర్లు డిమాండ్ చేస్తున్నారు.వచ్చే ఏడాది టీమిండియాకు బిజీ షెడ్యూల్ ఉంది. వన్డే ప్రపంచకప్ 2027తో పాటు ఆసియా గేమ్స్, భారత్-వెస్టిండీస్ టీ20 సిరీస్‌లు ఏకకాలంలో జరగనున్నాయి. దాంతో రెండు వేర్వేరు టీ20 టీమ్స్‌ను సిద్ధం చేయాలనే యోచనలో బీసీసీఐ ఉంది. ఈ క్రమంలోనే చాలా మంది ఆటగాళ్లకు భారత జట్టు తరఫున అరంగేట్రం చేసే అవకాశం లభించనుంది. మరోవైపు సూర్యకుమార్ యాదవ్ వయస్సు పెరుగుతుండటంతో పాటు భవిష్యత్తు అవసరాల కోసం మరొక కెప్టెన్‌ను సిద్ధం చేసుకోవడానికి కూడా ఇదే మంచి అవకాశమని బీసీసీఐ భావిస్తోంది.

## టీమ్‌ఇండియాలో చోటు

# కోసం పెరిగిన పోటీ




ఐపీఎల్ వచ్చినప్పటి నుంచి టీమ్‌ఇండియాలో చోటు కోసం పోటీ ఎక్కువైంది. ఈ దేశవాళీ టోర్నీమెంట్?లో రాణించి అనేకమంది కుర్రాళ్లు తమ సత్తాను ప్రపంచానికి చాటుకున్నారు. దీంతో ఆయా ప్లేయర్లను జట్టులోకి తీసుకోవాలనే డిమాండ్లు పెరుగుతున్నాయి. అయితే ఇది సెలక్టర్లకు సవాల్?గా మారింది. ఎవరిని ఎంపిక చేయాలి? అనేది కష్టంగా మారింది. ఒక్కోసారి ఈ విషయంలో సెలక్షన్ కమిటీ పలుమార్లు విమర్శలు ఎదుర్కొంటోంది. అందుకే బీసీసీఐ కొత్త ప్లాన్ చేస్తున్నట్లు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి.ప్రస్తుతం ఫామ్?లో ఉన్న ఆటగాళ్ల సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. అందుకే 30 నుంచి 35 మంది ఆటగాళ్లతో రెండు టీ20 జట్లు తయారు చేయాలని బీసీసీఐ ఆలోచిస్తుంది. ఈ మేరకు సెలక్షన్ కమిటీ ఓ జాబితా తయారు చేస్తున్నందని టాక్ వినిపిస్తుంది. దీంతో ఒకే సమయంలో మన రెండు జట్లు వేర్వేరు ప్రత్యర్థులతో ఒకేసారి బరిలో దిగవచ్చు. ఈ విధంగా బీసీసీఐ ప్లాన్ చేస్తుంది. అటు అంతర్జాతీయ ద్వైపాక్షిక సిరీస్?లు, మరోవైపు ఆసియా గేమ్స్? లాంటి ప్రతిష్ఠాత్మక పోటీలకు ఒకేసారి ఆడేలా ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ఇందులో ఒక జట్టుకు ఎప్పటిలాగే సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్?గా ఉంటాడు. ఇంకో జట్టుకు శ్రేయస్ అయ్యర్?కు నాయకత్వ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. 'ఆసియా క్రీడలు, వెస్టిండీస్?తో సిరీస్ ఒకే టైమ్?లో ఉండనున్నాయి. అందువల్ల రెండు జట్లను బరిలోకి దింపేందుకు సన్నాహాలు చేస్తున్నాం. ఇందుకోసం 30- 35 ఆటగాళ్లతో కూడిన లిస్ట్? రెడీ అవుతోంది. ఐర్లాండ్, ఇంగ్లాండ్ టూర్లకు కూడా ఈ లిస్ట్?లో నుంచే ఎంపిక చేస్తాం. ఇక ప్రస్తుతం ఐపీఎల్?లో ఆడుతున్న కుర్రాళ్లకు ఇది గోల్డెన్ ఛాన్స్. మెరుగైన ప్రదర్శన కనబర్చిన ఆటగాళ్లను ఎంపిక చేస్తాం. అయితే రెండు జట్లు కూడా పటిష్ఠంగానే ఉండాలని బోర్డు భావిస్తోంది' అని బోర్డు మెంబర్ ఒకరు చెప్పారు. ఈ ఏడాది సెప్టెంబర్- అక్టోబర్? విండోలో భారత్?కు వెస్టిండీస్?తో టీ20 సిరీస్? ఉంది. స్వదేశంలో విండీస్?తో టీమ్‌ఇండియా 5 మ్యాచ్?ల సిరీస్? ఆడనుంది. అదే సమయంలో మరోవైపు జపాన్ వేదికగా ఆసియా క్రీడలు ప్రారంభం కానున్నాయి. ఈ పోటీల్లో క్రికెట్ క్రీడ కూడా ఉంటుంది. అందుకే ఇలాంటి సందర్భాల్లో రెండు జట్లు ఉంటే బాగుంటుందని బోర్డు భావిస్తోంది. ఒక జట్టు విండీస్?తో సిరీస్?కు, ఇంకో టీమ్ ఆసియా గేమ్స్?లో పాల్గొంటుంది. ఇలా రెండు జట్లను గతంలో బీసీసీఐ ప్రయత్నించి సక్సెస్ అయ్యింది. 2022 ఆసియా క్రీడల్లో భాగంగా క్రికెట్?ను చేర్చారు. ఆ పోటీల్లో 2023 అక్టోబర్?లో మ్యాచ్?లు నిర్వహించారు. అదే సమయంలో సీనియర్ ఆటగాళ్ల జట్టు వన్డే వరల్డ్?కప్ కోసం సన్నద్ధం అవుతోంది. అందుకే రుతురాజ్ గైక్వాడ్ నేతృత్వంలోని యువ జట్టును బీసీసీఐ చైనాకు పంపింది. ఆ క్రీడల్లో సత్తా చాటిన యువ భారత్ గోల్డ్ మెడల్ సాధించింది.

## విజయం సాధించాలనే ఉద్దేశంతోనే టీమ్ కాంబినేషన్‌ను మార్చాం

**ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా**



ఎలాగైనా విజయం సాధించాలనే ఉద్దేశంతోనే టీమ్ కాంబినేషన్‌ను మార్చామని ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా తెలిపాడు. డానిష్ మలేవార్, క్రిష్ భగత్ అరంగేట్రం చేస్తున్నారని తెలిపాడు. ఈ ఇద్దరి కోసం ర్యాన్ రికెల్టన్, ట్రెంట్ బౌల్ట్‌లపై వేటు వేసామని చెప్పాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది. తుది జట్టులో రెండు మార్పులు చేశామని టాస్ సందర్భంగా వెల్లడించిన హార్దిక్ పాండ్యా.. తమ జట్టు పుంజుకోవడానికి ఈ మ్యాచ్ చివరి అవకాశామని చెప్పాడు. 'టాస్ గెలిస్తే మేం కూడా బౌలింగ్ ఎంచుకోవాలని అనుకున్నాం. ఒక జట్టుగా పుంజుకోవడానికి ఇది మాకు చివరి మ్యాచ్. ముంబై ఇండియన్స్ సత్తా చూపించాలని, అందుకోసం ఎలా ఆడాలనే విషయాల గురించి మేం చర్చించుకున్నాం. అందరూ ఈ మ్యాచ్ కోసం ఆసక్తిగా ఉన్నారు. గతంలో ఇలాంటి విపత్కర పరిస్థితుల నుంచి మేం పుంజుకున్నాం. ఈ సారి కూడా గెలుపు బాట పట్టాలనే పట్టుదలతో ఉన్నాం. ఒకరికొకరు అండగా ఉంటూ ముందుకు సాగాలనుకుంటున్నాం. కష్టకాలం ఉండవచ్చు, కానీ ఒకరికొకరు తోడుగా ఉంటూ అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. మేం జట్టుగా మెరుగపడాలి. మా ఓటములకు ఒకే ఒక కారణాన్ని నేను చెప్పలేను. మేం కలిసి గెలుస్తాం. కలిసి ఓడిపోతాం. కాబట్టి ఒక సమూహంగా మేం మెరుగుపడాలి. ఇదొక కొత్త రోజు.. సూర్యుడు మళ్ళీ ఉదయించాడు. మేము సానుకూల దృక్పథంతో ఉన్నాం. మా జట్టులో ఈరోజు ఇద్దరు ఆటగాళ్లు అరంగేట్రం చేస్తున్నారు. డానిష్ మలేవార్‌తో పాటు క్రిష్ భగత్ బరిలోకి దిగుతున్నారు. క్రిష్ భగత్ మాకు నెట్ బౌలర్‌గా సేవలందించాడు. అతని ప్రదర్శన మమ్మల్ని ఆకట్టుకుంది. మూడు రోజుల క్రితమే అతను ప్రధాన జట్టులోకి వచ్చాడు. జీవితం అంటే ఇదే. ఈ రోజు అతను తుది జట్టులో ఆడుతున్నాడు.'అని హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు. మరోవైపు టాస్ గెలిచిన శుభ్‌మన్ గిల్.. బౌలింగ్ ఎంచుకున్నాడు.

## సునీల్ నరైన్‌ను ఉతికేశాడు




ఐపీఎల్ 2026 సీజన్లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్న 15 ఏళ్ల యువ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ అరాచకం సృష్టిస్తున్నాడు. తాజాగా కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ఈ యువ సంచలనం సృష్టించిన రికార్డు ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో హాట్ టాపిక్ అయింది. కేవలం 28 బంతుల్లో 46 పరుగులు చేసిన వైభవ్ సూర్యవంశీ.. దిగ్గజ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలకు కూడా సాధ్యం కాని రీతిలో సునీల్ నరైన్‌ను ఉతికేశాడు.సాధారణంగా ఐపీఎల్‌లో సునీల్ నరైన్ బౌలింగ్‌ను ఎదుర్కోవాలంటే ప్రపంచ స్థాయి బ్యాటర్లు కూడా వణికిపోతుంటారు. విరాట్ కోహ్లీ 17 ఇన్నింగ్స్‌ల్లో, రోహిత్ శర్మ 22 ఇన్నింగ్స్‌ల్లో సునీల్ నరైన్ బౌలింగ్‌లో కేవలం రెండేసి సిక్సర్లు మాత్రమే కొట్టగలిగారు. కానీ 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ తన కెరీర్లో సునీల్ నరైన్‌ను ఎదుర్కొన్న మొదటి ఇన్నింగ్స్‌లోనే.. అది కూడా ఎదుర్కొన్న రెండో బంతికే భారీ సిక్సర్ బాదాడు. దిగ్గజాలకు ఏళ్ల సమయం పట్టిన పనిని.. ఈ 15 ఏళ్ల కుర్రాడు సెకన్ల వ్యవధిలో పూర్తి చేయడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది.వైభవ్ సూర్యవంశీ తన ముందు ఎంతటి బౌలర్ ఉన్నా సరే.. ఎదుర్కొన్న మొదటి బంతికే బౌండరీ బాదడం అతడి స్టైల్. ఇప్పటికే జస్ప్రీత్ బుమ్రా, భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్, మహ్మద్ సిరాజ్ వంటి అంతర్జాతీయ స్టార్లు వేసిన తొలి బంతినే ఫోర్ లేదా సిక్సర్‌గా మలచి తన భయం లేని తత్వాన్ని చాటుకున్నాడు. తన ఐపీఎల్ అరంగేట్రంలో కూడా శార్దూల్ ఠాకూర్ వేసిన మొదటి బంతినే సిక్సర్ కొట్టి తన రాకను ఘనంగా చాటుకున్నాడు.ఈ సీజన్లో వైభవ్ సూర్యవంశీ ఇప్పటివరకు 6 మ్యాచ్‌ల్లో 41 సగటుతో 246 పరుగులు సాధించాడు. వైభవ్ స్ట్రైక్ రేట్ ఏకంగా 236.53 ఉండటం విశేషం. ప్రస్తుతం టాప్ స్కోరర్ల జాబితాలో నాలుగో స్థానంలో కొనసాగుతున్న వైభవ్ సూర్యవంశీ.. తన పవర్ హిట్టింగ్ తో స్టేడియాలను హోరెత్తిస్తున్నాడు. వైభవ్ సూర్యవంశీ కెరీర్ గణాంకాలు చూస్తే ఫోర్ల(42) కంటే సిక్సర్లే(44) ఎక్కువగా ఉండటం అతని దూకుడుకు నిదర్శనం. రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్‌లో ఓడిపోయినప్పటికీ.. వైభవ్ ఆడిన ఇన్నింగ్స్ మాత్రం భవిష్యత్ సూపర్ స్టార్ ఆవిర్భావాన్ని సూచిస్తోంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609